ఉష్ణోగ్రత (అంచనా)

27-4-2025	గరిష్టం	కనిష్టం
గుంటూరు	40	25
తెనాలి	39	25
నరసరావుపేట	40	26
బాపట్ల	36	26
రెంటచింతల	40	27

sunday s.p.e.c.i.a.l



అల్లరి మాయం సెల్ మయం

స్క్రీన్ టైమ్‌లోనే 10 గంటలు

ఒక రోజులో టీవీలు, మొబైల్, ట్యాబ్ లు, కంప్యూటర్లు వంటి వాటిని చూస్తూ గడపడాన్ని స్క్రీన్ టైమ్స్ అం టారు. ఒక రోజులో సగ టు మనిషికి 4 నుంచి 5 గంటల మాత్రమే స్క్రీన్ టైమ్‌లో ఉండాలి. కానీ పిల్లలే రోజుకు దాదాపు 10 గంటల వరకు స్క్రీన్ టైమ్‌కు కేటా యిస్తున్నారు. మూడు నుంచి ఆరేళ్ల లోని ప్రతి 10 మంది పిల్లల్లో 8 మంది అధికంగా స్క్రీన్ టైమ్స్ లో గడ పటం వల్ల తీవ్ర మానసిక ఒత్తిడికి లోన వుతున్నారు.



> డిజిటల్ బేబీలుగా పుడుతున్న ప్రస్తుత తరానికి ఊహ రాగానే వారి చేతికి ఫోను అందించి వారి జీవితాల్ని మొగ్గ దశలోనే నాశనం చేస్తున్నారు.
>
> - డాక్టర్ ప్రియాంక్‌జైన్, ఢిల్లీకి చెందిన పిల్లల వైద్య నిపుణులు

అల్లరితోనే.. ఆయుష్షు

ఏ కదలిక లేకుండా పిల్లలు కూర్చోవడం వల్ల తల్లిదం డ్రులకు సౌకర్యంగా ఉంటుదేమోగాని చిన్నారుల్లో శారీ రక, మానసిక ఎదుగుదల ఉండదు. పిల్లల్లో అల్లరే వారికి ఆయుష్షు అని తెలుసుకోవాలి. అల్లరి చేష్టలే వారికి ఆరోగ్యం అని ప్రస్తుత తరం తల్లిదండ్రులు గుర్తించుకోవాలి. ఏడేళ్లు కాపాడితే మొక్క కూడా మహా వృక్షమై తరతరాలకు నీడనిస్తుంది అని మహాత్మా గాంధీ చెప్పిన మాటలు పిల్లల కు కూడా అనువ దించా ల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉంది. అల్లరి చేయడం లేదనే విషయాన్ని మానసిక లోపంగా గుర్తించాలే తప్ప గొప్పగా భావించకూడదు.

అమ్మో గడుగ్గాయి.. ఒక్కక్షణం ఊరకే ఉండడు.. అల్లరితో ఆగమాగం చేస్తాడు.. ఇల్లు పీకి పంది రేస్తాడు.. పిల్లలు ఉండే ఇళ్లు.. వీధులు.. కాలనీ లు వారి అల్లరిచిల్లర పనులతో సందడిగా ఉం డేవి.. అయితే ఇదంతా గతం. అలాంటి పరి స్థితులు ప్రస్తుతం నగరాలు కాదు కదా.. పట్ట ణాలు.. పల్లెల్లో కూడా కాన రావడంలేదు. పెద్దల తో పాటు పిల్లలు కూడా సెల్‌ఫోన్లతో కాలం గడుపుతున్నారు. కాలక్షేపం చేస్తున్నారు. ఊయ లలో ఉండే చిన్నారులకు కూడా తల్లులు సెల్ ఫోన్ చూపిస్తూ వారి అల్లరిని కట్టడి చేస్తు న్నారు. దీంతో ప్రస్తుత తరం డిజిటల్ బేబీలుగా మారుతున్నారు. చందమామా రావే.. జాబిల్లి రావే అంటూ పెద్దలు చిన్నారులకు గోరుముద్దలు తినిపించే రోజులు మాయమై పోయా యి. ఇప్పుడంతా సెల్‌మయమే. ఏడు స్తున్నా.. అల్లరి చేస్తున్నా.. తినిపిం చాలన్నా.. సెల్‌ఫోన్ ఇచ్చేస్తు న్నారు. సెల్‌ఫోన్‌లో వచ్చే బొమ్మలు చూస్తూ అదే లోకంగా ఉండిపోతున్నారు. స్క్రీన్ మాయ లో పిల్లలు సర్వసాధారణ లక్షణాలైన ముద్దు ముద్దు మాటలు.. అల్లరి.. నవ్వడం.. ఏడవడం.. తదితర లక్షణాలను కోల్పోతున్నారు.

- కనుమరుగవుతోన్న గడుగ్గాయిలు
- డిజిటల్ బేబీలుగా మారుతోన్న చిన్నారులు
- ఎక్కువ సమయం స్క్రీన్ టైమ్‌తో పిల్లలు
- భావితరం భవిష్యత్‌కు ముప్పంటున్న వైద్యులు
- రక్షించాల్సిన బాధ్యత తల్లిదండ్రులదే అంటూ సూచన



పిల్లలో సమస్యలు..

పిల్లలు అదేపనిగా స్క్రీన్‌టైమ్‌లో గడపటం వల్ల ఆయా స్క్రీన్లలో చూసిన విషయాలు మినహా వారి మెదళ్లలో ఇంకేమి ఉండటం లేదు. తలనొప్పి, వెన్నుముక నిటారుగా లేకపోవడం, స్వచ్ఛంగా మాట్లడలేక పోవడం, కంటికి ఇబ్బందులు వంటి ఆరోగ్యపరమైన సమస్యలతో భావి తరమైన నేటి పిల్లలు అల్లాడుతు న్నారు. రానున్న రోజుల్లో పెద్దలకు దూరంగా ఉండటం, ఎలక్ట్రానిక్ గాడ్జె ట్లు ఇచ్చిన వారి పట్ల కృతజ్ఞతా భా వం, ఊబకాయం, ఫోన్‌లో ఆడే గేము ల్లో రివార్డులు వస్తే అమితంగా సంతోషప డటం, ఒంటరిగా గడపాలనే ఆలోచన.. వంటి మానసిక సమస్యలు పిల్లల్లో వస్తాయని వైద్యులు హెచ్చరిస్తున్నారు.



గుంటూరు(తూర్పు), ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): చేతికి దొరి కింది నోట్లో పెట్టుకోవడం లేక పోతే పగల గొట్టడం.. వస్తు వులను చిందరవందరగా పడేయడం.. బొమ్మలు పగ లగొట్టడం.. గాయాలు చేసు కోవడం.. ఏడవడం.. నవ్వ డం.. ఇదంతా చిన్న పిల్లల లక్షణాలు. అయితే ఈ అల్లరి చేష్టలు మధుర జ్ఞాపకాలుగా మిగి లిపోతాయా అంటే ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులు చూస్తే అవునంటున్నారు.. మానసిక వైద్యనిపుణులు. యాంత్రిక జీవితా నికి తల్లిదండ్రులు అలవాటు పడిపోగా.. అపురూపంగా పెంచాల్సిన పిల్లలను కూడా ఆ మాయలో పడేస్తున్నారు. కౌమార, యవ్వన దశలో ఉన్న వారిపై స్మార్ట్ ఫోన్లు ప్రభావం చూపుతున్నాయని ఇప్పటి వరకు విన్నాం. కానీ వాటి ప్రభావం చిన్నారులపై కూడా పడిందనే కఠోర సత్యం తాజా పరి శోధనల్లో తేలింది. దీంతో చిన్నారుల ప్రవ ర్తన, నడవడికల్లో తీవ్ర మార్పులు వచ్చాయి. పిల్లలు ఏడ్చినా.. మారం చేసినా వారి చేతికి ఫోను ఇవ్వడం వల్ల ఇటువంటి ఉపద్రవం వచ్చిందని (మిగతా 8వ పేజీలో)

వేగవంతంగా మోదీ పర్యటన ఏర్పాట్లు

- వీవీఐపీలు 100, ఎంఐపీలు 15 మంది రాక
- ఎవరూ ఇబ్బంది పడకుండా ఏర్పాట్లు చేయాలి
- ప్రధాన మంత్రి కార్యక్రమ నోడల్ అధికారి వీరపాండియన్
- సభా ప్రాంగణంలో అధికారులతో సమీక్షలు



వెలగపూడిలో ప్రధాని మోదీ బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్న మంత్రి నాదెండ్ల మనోహర్



సమీక్షలో మాట్లాడుతున్న సీనియర్ ఐఏఎస్ అధికారి వీరపాండియన్, కలెక్టర్ నాగలక్ష్మి, ఎస్పీ సతీష్‌కుమార్

తుళ్లూరు(వెలగపూడి), ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): రాజ ధాని అమరావతిలో శుక్రవారం ప్రధాని మోదీ పర్యటన నేపథ్యంలో శరవేగంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. ప్రధాని సభకు 100 మందికి పైగా వీవీఐపీలు, 15 మంది వరకు ఎంఐపీలు, 5 వేల మంది వరకు వీఐపీలు రానున్నారు. ఈ క్రమంలో ఆ స్థాయిలో అధికారులు వెలగపూడి సచివాల యం సమీపంలో చురుగ్గా ఏర్పాట్లు జరుగుతున్నాయి. రాజధాని నిర్మాణ పనుల ను పునర్ ప్రారంభించేందుకు అమరావతికి రానున్న నరేంద్ర మోదీ పర్యటనని విజయవంతం చేయాలని ప్రధానమంత్రి కార్యక్రమ నోడల్ అధికారి, సీనియర్ ఐఏఎస్ వీరపాండియన్ ఆదేశించారు. సచివాలయం వెనుక వేదిక ప్రాంగణంలో జరు గుతున్న ఏర్పాట్లను సంబంధిత నోడల్ అధికారులతో ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా వీరపాండియన్ మాట్లాడుతూ మోదీ శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలకు గన్నవరం విమా నాశ్రయానికి చేరుకుని అక్కడ నుంచి ప్రత్యేక హెలికాప్టర్లో సచివాలయానికి చేరుకుంటారన్నారు. అనంతరం 1.4 కిలో మీటర్ల మేర రోడ్డు షో ద్వారా సభా ప్రాంగణానికి చేరుకుం టారని తెలిపారు. సభ అనంతరం సాయంత్రం ఐదు గంట లకు హెలికాప్టర్లో గన్నవరం చేరుకుని ఢిల్లీ వెళ్తారని చెప్పారు. ప్రధాని సభకు వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు ప్రముఖులు చేరుకునేలా 8 రూట్లను సిద్ధం చేస్తున్నామని, వాహనాలు పా ర్కింగ్ కోసం 9 స్థలాలను గుర్తించి అక్కడ తాగునీరు, ఆహా రం, మరుగుదొడ్లు వంటి వసతులు కల్పించడం జరుగు తుందన్నారు. సభకు వచ్చే ప్రజలందరికీ పూర్తి స్థాయిలో ఆహారం అందించడం జరుగుతుందని, ఆయా పార్కింగ్ ప్రాం తాల్లో సరిపడా కౌంటర్లు ఏర్పాటు చేయాలన్నారు. ప్రజలతో పాటు ప్రముఖులు కూడా ఇబ్బందులు పడకుండా సంబంధిత అధికారులు ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఈ నెల 30న రిహార్సల్ ఉంటుందని, తదుపరి ఎస్పీజీ రిహార్సల్స్ ఉంటుందన్నారు. ప్రధాని వచ్చే సమయానికి పూర్తిస్థాయిలో ప్రజలందరికీ ఆహారం అందించటం జరుగుతుందని ఇందుకు సంబంధించి ఆయా పార్కింగ్ ప్రాంతాల్లో సరిపడా కౌంటర్లు ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. అదనపు డీజీపీ మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ పార్కింగ్ ప్రాంతంలో నిరం తరం మైక్ అనౌన్స్‌మెంట్ చేసే ఏర్పాట్లు చేయాలని సూచిం చారు. గుంటూరు కలెక్టర్ నాగలక్ష్మి మాట్లాడుతూ డ్యూటీ పాస్‌లకు సంబంధించి ఆయా శాఖలు వెంటనే జాబితా ఇవ్వాలని కోరారు. సమావేశంలో ఐజీలు శ్రీకాంత్, సర్వశ్రేష్ఠ త్రిపాఠి, సీయూఎం త్రివిక్రమవర్మ తదితరులు పాల్గొన్నారు.

రైతులను గౌరవించుకునే సభ : మంత్రి మనోహర్

ప్రధాని మోదీ సభ ద్వారా రాజధాని నిర్మాణానికి భూము లు ఇచ్చిన రైతులను గౌరవించుకునే కార్యక్రమం అని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. వెలగపూడిలో ప్రధాని మోదీ సభ ఏర్పాట్లను అధికారులతో కలిసి మంత్రి నాదెండ్ల మనో హర్ పరిశీలించారు. ఐదు, ఆరు జిల్లాల నుంచి నాలుగు లక్షల నుంచి ఆరు లక్షల వరకు రావడానికి ప్రజలు ఆసక్తి చూపుతున్నారన్నారు. సోమవారం ఎస్పీజీ సిబ్బంది వచ్చి సభా ప్రాంగణాన్ని పరిశీలించిన తర్వాత వారి సూచనలకు అనుగుణంగా ఏమైనా ఏర్పాట్లు అవసరమో పునర్ పరిశీలి స్తామన్నారు. సీడ్ యాక్సెస్ రోడ్డుని పూర్తిగా ఉపయోగించు కుంటామన్నారు. అవసరమైతే పశ్చిమ బైపాస్ రోడ్డుని కూడా ఉపయోగించుకోవాలని చూస్తున్నామన్నారు. ప్రజలకు ఇబ్బం దులు కలగకుండా అన్ని సౌకర్యాలు ఉండాలని సీఆర్‌డీఏ అధి కారులకు మంత్రి పలు సూచనలు చేశారు. సభా వేదిక వద్ద కు దారితీసే రోడ్లను మంత్రి పరిశీలించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో కలెక్టర్ నాగలక్ష్మి, ప్రధాన మంత్రి పర్యటన ఏర్పాట్ల పర్యవేక్షణ నోడల్ అధికారి వీరపాండ్యన్, గుంటూరు రేంజ్ ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి, ఎస్పీ సతీష్ కుమార్ జిల్లా సంయుక్త కలెక్టర్ ఏ.భార్గవ తేజ, ఆర్డీవో కె. శ్రీనివాసరావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



ఎట్టకేలకు సీసీబీకి టెండర్

- రూ.18.09 కోట్లతో 75 పడకల ఆస్పత్రి
- పీఎం ఆయూష్‌మాన్ భారత్ కింద నిధులు



సీసీబీ నమూనా భవన చిత్రం

(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి) నరసరావుపేటలోని ఏరియా ఆస్పత్రి ప్రాంగణంలో క్రిటికల్ కేర్ బ్లాక్(సీసీబీ) నిర్మాణానికి ఎట్టకేల కు ప్రభుత్వం టెండర్ పిలిచింది. ఈ ప్రొక్యూర్‌మెంట్ విధానంలో బిడ్ల స్వీకరణ శుక్రవారం నుంచి ప్రారంభమైంది. నెల రోజుల్లో టెం డర్ ప్రక్రియ పూర్తి చేసే దిశగా ప్ర భుత్వం చర్యలు చేపట్టింది. ప్రధా న మంత్రి ఆయుష్ మాన్ భారత్ హెల్త్ ఇన్‌ఫ్రా మిషన్ కింద రూ.18.09 కోట్లు కేటాయించారు. పోలీసు, వైద్య ఆరోగ్య శాఖల మధ్య నెలకొన్న స్థల వివా దంతో సీసీబీ టెండర్ నిర్వహణలో ఆరు నెలలు జాప్యం జరిగింది. పోలీసుశాఖ ఆస్పత్రి స్థలాన్ని వదిలేయడంతో ఎట్టకేలకు ఏపీఎంఎస్‌ఐడీసీ టెండర్ ప్రక్రియ చేపట్టింది. దీంతో సీసీబీ నిర్మాణానికి మార్గం సుగమమైంది.

పేదలకు వరం..

కేంద్ర ప్రభుత్వం నరసరావుపేటకు మంజూ రు చేసిన క్రిటికల్ కేర్ బ్లాక్ పేదలకు వరం. అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయి. నరసరావుపేట ఏరియా ఆస్పత్రిలో సీసీబీ నిర్మిస్తుండటం పేదలకు వరమనే చెప్పా లి. 200 పడకల సామర్థ్యం ఉన్న ఏరి యా ఆస్పత్రికి సీసీబీలో 75 పడకలు కేటాయిం చింది. సీసీబీలో ఐసీయూ, ఐసో లేషన్ వార్డులు, ఓటీ, లేబర్.. డెలి వరీ.. రికవరీ గదులు (ఎల్‌డీఆర్స్) ఉంటాయి. 75 పడకల సీసీబీని 6,375 చదరపు మీటర్ల వైశాల్యంలో నిర్మిస్తారు. ఐసోలేషన్ వార్డులో 30 పడకలు ఉంటాయి. ఐసీయూలో 12 పడ కలు(రెండు చిన్నపిల్లలకు) ఉంటా యి. ఐసోలేషన్ రూమ్స్‌లో ఐదు పడకలు. డయాలసిస్‌లో నాలుగు, ఎంసీహెచ్ లో నాలుగు, ఎమర్జెన్సీలో నాలుగు రెడ్, నాలుగు ఎల్లో, మరో రెండు పడకలు మొత్తం 10 ఉంటా యి. భవన నిర్మాణం, బెడ్లు, అత్యాధునిక వైద్య పరికరాలను కేంద్ర ప్రభుత్వం సమకూరుస్తుంది. నిర్వహణ ఖర్చు 75 పడకలకు రూ.5.84 కోట్లుగా అంచనా వేశారు. భవన నిర్మాణానికి రూ.18.09 కోట్లు, పరికరాలకు రూ.11.40 కోట్లు ఖర్చు చేయనున్నారు. ఆరుగురు స్పెషలిస్టు వైద్యులు, జీడీఎంలు 14 మంది, నర్సులు 90 మంది, హెల్త్ ప్రొఫెషనల్స్ 9 మంది, సపోర్టింగ్ స్టాఫ్ 9 మందిని నియమిస్తారు.



సీసీబీ ప్రతిపాదిత స్థలం



బగళాముఖి సేవలో హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్

పిట్టలవానిపాలెం, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): చందోలు గ్రామంలో వేంచేసియున్న శ్రీ బగళాముఖి అమ్మవారి దేవస్థానానికి శనివారం ఆంధ్రప్రదేశ్ హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ వైవీఎస్‌బీజీ పార్థసారథి కుటుంబ సమేతంగా విచ్చేశారు.



బగళాముఖి అమ్మవారి సన్నిధిలో హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ పార్థసారథి, కుటుంబ సభ్యులు

అమ్మవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారికి ఆలయ మర్యాదలతో దేవస్థానం తరుపున వేద ఆశీర్వచనాలు, తీర్థప్రసాదాలు అందజేసి, అమ్మవారి చిత్రటాన్ని బహూకరించినట్లు ఈవో జీ నరసింహమూర్తి తెలిపారు.

NRI'S SINGAPORE INTERNATIONAL SCHOOL
VINUKONDA A\c
DAY & RESIDENTAIL
ISPS
YOUR DREAM JOB IS JUST A WORK IN AWAY !
IIT,NEET & SAT FOUNDATION (To Be CBSE)

1. IIT,NEET,SAT FOUNDATION SENOIR TEACHERS
2. ALL SUBJETS ASSOCIATE TEACHERS
3. P.E.T'S (ALL GAMES), ACTIVITY TEACHERS
4. COMMUNICATION , SPOKEN ENGLISH TEACHERS
5. RECEPTION,FRONT OFFICE INCHARGE, TELE CALLERS
6. A.O'S,PRO'S AND BUSINESS MANAGERS
7. EX ARMY,NAVY,AIR FORCE STAFF
8. WARDENS(MALE & FEMALE)

INTERVIEW DATE - APRIL -28,29,30 (9 A.M TO 6 P.M)

VENUE : ADMINISTRATIVE OFFICE
NRI'S SINGAPORE INTERNATIONAL SCHOOL
KARAMPUDI ROAD, ABOVE SIVAPARVATHI FURNITURE SHOP
2ND FLOOR OPP B.V REDDY ELECTRONICS, VINUKONDA.

జనానికి పొగబెట్టి..

రైతులను మురుగులో ముంచేస్తారా!

● రూ. 3.19 కోట్లు ఖర్చుపెట్టి చేసేది ఇదేనా? ● చెత్త నిర్వహణ తీరుపై మండిపడ్డ మంత్రి మనోహర్

తెనాలి, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): 'చుట్టుపక్కల నివాసాలుంటే ఈ పొగపెట్టడమేంటీ.. డంపింగ్ యార్డు మురుగు పక్కనున్న రైతుల పొలాలు నాశనంచేస్తుంటే ఏం చేస్తున్నారు.. కొబ్బరి బోండాలు పేరుకుపోయి, దోమలు పెరిగిపోతున్నాయి.. ఈ యంత్రాలను తుప్పు పట్టిస్తున్నారు! ఇదేనా ప్రజాధనం సద్వినియోగం చేయటమంటే? మీరు అసలు ఇంజనీర్లేనా! ఆ మాత్రం పరిజ్ఞానం లేకపోతే ఎలా?' అంటూ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ మున్సిపల్ అధికారులపై తీవ్రంగా మండిపడ్డారు. ఇకపై పని తీరు సక్రమంగా లేకుండా, నిర్లక్ష్యంగా ఉంటే మా దగ్గర అవసరంలేదంటూ హెచ్చరించారు. మంత్రి మనోహర్ శనివారం పట్టణంలోని పలు ప్రాంతాల్లో పర్యటించారు. జరుగుతున్న పనులు, అధికారులు తీసుకుంటున్న చర్యలను పరిశీలించారు. దీనిలో భాగంగానే బుర్రిపాలెం రోడ్డులో ఉన్న డంపింగ్ యార్డును పరిశీలించారు. రూ. 3.19 కోట్లతో చెత్తను ఎరువుగా తయారుచేసే పనులను చూశారు. ఒప్పందం ప్రకారం కా కుండా చెత్తను కేవలం పైపైన సరిచేస్తే సరిపోతుందా అంటూ అధికారులను, కాంట్రాక్ట్ ప్రతినిధులను ప్ర శ్నించారు. మూడడుగుల లోతు పిట్ తీసి, కింది నుం చి చెత్తను ఎరువు రూపంలోకి మార్చాల్సి ఉంటే, పైపైన చేసుకుపోతుంటే మీరేంచేస్తున్నారని కమిషనర్ శేషన్న, ఏఈ, మిగిలిన ఇంజనీర్‌లను ప్రశ్నించారు. 'ఒప్పందంలో ఏముందో! కాంట్రాక్టర్ ఏం చేస్తున్నారో కూడా చూసుకోరా! రూ. కోట్ల ప్రజాధనం ఇస్తున్నామంటే ఆ మాత్రం బాధ్యత చూపలేరా!' అంటూ కేకలు వేశారు. డంపింగ్ యార్డులో కొబ్బరి బోండాలను పొడి చేసేలా ఏర్పాటు చేసిన యంత్రాన్ని నిరుపయోగంగా వదిలేయడంపైనా సీరియస్ అయ్యారు. ఏఈని ప్రశ్ని స్తే మోటార్లు రిపేరులో ఉన్నాయని బదులివ్వటంతో మంత్రి మండిపడ్డారు. గతంలోనూ తనని హెచ్చరించామని ఇట్లా అయితే బయటకు పంపేయడం ఒక్కటే మార్గమన్నారు. ఎక్కడ లోపం కనిపించినా, దానికి బాధ్యులైన వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు.



చెత్త నిర్వహణ పనులపై అధికారులు, కాంట్రాక్ట్ సంస్థ ప్రతినిధులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న మంత్రి మనోహర్

తప్పు మావల్లే జరిగింది... క్షమించండి

పొలాలు మురుగు మయమై పంట పండకుండా నష్టం కలగటానికి కారణం తామేనని, క్షమించమని మంత్రి నాదెండ్ల బాధిత రైతులను కోరారు. త్వరలో ఇబ్బందులు పడకుండా.. జాగ్రత్తలు తీసుకుంటామంటూ వివరణిచ్చారు. చెత్త సేకరణ కేంద్రం నుంచి చుట్టుపక్కల ఉన్న పొలాల్లోకి మురుగు చేరిపోవడం, చెత్త, ప్లాస్టిక్ కాగితాలు ఎగిరివెళ్లి చేలల్లో పేరుకుపోవడం వంటివాటిని పరిశీలించిన మంత్రి రైతులను పిలిచి క్షమాపణ కోరారు. ఈ మేరకు మున్సిపల్ కమిషనర్ శేషన్నకు ఆదేశాలు జారీ చేశారు.

అతి వేగం.. నిర్లక్ష్యం

● పల్నాడు జిల్లా శాంతి నగర్ వద్ద ట్రావెల్ బస్సు బోల్తా ● ప్రమాదంలో ఒకరు మృతి, ఎనిమిది మందికి గాయాలు ● అతివేగంతో ఎదురుగా వస్తున్న వాహనాన్ని క్రాస్ చేయబోయి ప్రమాదం

శాంతినగర్(నకరికల్లు), ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): పల్నాడు జిల్లా, నకరికల్లు మండలం శాంతినగర్ మంచినీటి చెరువు వద్ద హైదరాబాద్ నుంచి చీరాల వైపు వెళ్తున్న ట్రావెల్ బస్సు శనివారం ఉదయం అదుపు తప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో హైదరాబాద్ నుంచి చిలకలూరిపేటలో బంధువుల పెళ్లికి వెళ్తున్న మహమ్మద్ ఫరూక్(55) ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఎనిమిది మందికి గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న వెంటనే పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు, నరసరావుపేట ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు, నరసరావుపేట డీఎస్పీ కె.నాగేశ్వరరావు, నకరికల్లు ఎస్ఐ చల్లా సురేష్ ఘటనా స్థలానికి చేరుకుని.. క్షతగాత్రులను వాహనాల్లో నరసరావుపేటకు తరలించారు. అతివేగం, డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగానే ఈ ప్రమాదానికి కారణమని క్షతగాత్రులు చెబుతున్నారు. పోలీసులు, బస్సులోని ప్రయాణికులు తెలిపిన వివరాల మేరకు.. హైదరాబాద్ నుంచి ట్రావెల్ బస్సు చీరాలకు బయలు దేరింది. బస్సు నకరికల్లు అడ్డ రోడ్డు దాటిన తర్వాత బోల్తాపడిందని ప్రయాణికులు చెప్పారు. రోడ్డు సైడు ఎడ్జస్ట్‌మెంట్ చూసుకోకుండా అంతివేగంగా.. ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోయి అదుపు తప్పింది. ఓ మహిళ బస్సు లోపల కింది భాగంలో ఇరుక్కుని పోవడంతో.. క్రేన్, ఎక్సకవేటర్ సాయంతో బస్సును పైకి లేపి ఆ మహిళను అంబులెన్స్‌లో ఆస్పత్రికి తరలించారు. హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగి, మార్టూరుకు చెందిన అవనిక అనే యువతి బురదలో కూరుకుపోయింది. సుమారు గంటన్నర వరకు పైగా పోలీసులు, స్థానికులు ఆమెను అతి కష్టం మీద బయటకు తీశారు. అద్దంకి మండలం జంతాలకు చెందిన ఉయ్యాల శ్రీనివాసరావు, ఉయ్యాల సీత, రొంపిచర్ల మండలం దాసరిపాలేనికి చెందిన వేల్పుల నాగజ్యోతి, వేల్పుల నాగార్జున, బాపట్ల జిల్లా వలపర్ల గ్రామానికి చెందిన వంకాయల మోహన్, చీరాలకు చెందిన ఎడవల్లి నాగ వెం కా హ న్ రా వు, నాలుగేళ్ల వయస్సున్న కోట రుహికలు గాయపడ్డారు. ప్రమాదంపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రులు నారా లోకేశ్, గొట్టిపాటి రవికుమార్, చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు, టీడీపీ జిల్లా అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్ వివరాలు అడిగి తెలు సుకున్నారన్నారు. సకాలంలో క్షతగాత్రులకు ఆస్పత్రికి తరలించి వైద్య అందించిన పోలీసులను జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు అభినందించారు. రూరల్ సీఐ పి.రామకృష్ణ, రూరల్ ఎస్ఐ కిషోర్, నకరికల్లు ఎస్ఐ సీహెచ్ సురేష్ బాబు, పోలీసు సిబ్బంది సహాయక చర్యలు చేపట్టారు.



బోల్తా పడిన ట్రావెల్ బస్సు (ఇన్‌సెట్లో) మృతుడు మహమ్మద్ ఫరూక్

ఆంధ్రజ్యోతి ANDHRAJYOTHY సండే క్లాసిఫైడ్స్ SUNDAY CLASSIFIEDS

ఉద్యోగావకాశాలు

➾ తెనాలిలోని ప్రముఖ బార్ అండ్ రెస్టారెంట్ నందు పనిచేయుటకు అనుభవం కలిగిన సప్లయర్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం, భోజన వసతి సౌకర్యం కలదు.వయస్సు.21 - 45 సం. సెల్.8555041459
AJG-210629

➾ ప్రీ ప్రైమరీ, ప్రైమరీ హైస్కూల్లో బోధించుటకు బి.ఈడి అర్హత గల అనుభవం కలిగిన టీచర్లు కావలెను. సంప్ర॥ 9392810426, 9550476661, కోటప్పకొండ
AJG-210349

➾ తెనాలి గాంధీచౌక్‌లోని RR ఫర్నిచర్ నందు పనిచేయుటకు యువకులు కావలెను. అర్హత : 10th లోపు, Cell: 9966029044.
AJG-210420

➾ Wanted Female Tele callers, Ql: Any Degree (Salary 15K), No Age Limit. Vaidya Education Services, 8790115559, 7416790367.
MA-238

➾ గుంటూరు, చంద్రమౌళీనగర్‌లోని ఇంటర్నేషనల్ కొరియర్ ఆఫీసు నందు పనిచేయుటకు ప్యాకింగ్ బాయ్స్ కావలెను. వయస్సు : 35 సం. లోపు. అనుభవం గల వారికి ప్రాధాన్యత. అర్హత : 10th / ఇంటర్. సెల్ : 77992 56644
AJB-235012

➾ గుంటూరు సిటీ, బృందావన్ గార్డెన్ మెయిన్ రోడ్, కార్పొరేట్ రెస్టారెంట్ నందు పనిచేయుటకు ఫిమేల్ స్టీవార్డ్స్ - 5 & కిచెన్ ఇన్‌ఛార్జ్ మేల్ & మేనేజర్ మేల్, బిల్లింగ్ వర్క్ చేయుటకు కావలెను. ఉచిత భోజనం, వసతి, మంచి జీతం ఇవ్వబడును. సంప్ర॥ 8522906922, 9573268961.
AJG-204396

➾ తెనాలి ఆటోనగర్ సోనాలిక ట్రాక్టర్ షోరూం నందు పనిచేయుటకు పొన్నూరు, పిట్టలవానిపాలెం, బాపట్ల, కర్లపాలెం, చెరుకుపల్లి, నగరం, నిజాంపట్నం, రేపల్లె, భట్టిప్రోలు, వేమూరు, అమర్తలూరు, చుండూరు ఏరియాలలో పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ (లోకల్ వారు) కావలెను. మరియు ఆఫీసులో కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. Q: డిగ్రీ, ఆకర్షణీయమైన జీతం కలదు. సంప్ర॥ 7729991100, 8790841206.
AJG-210626

వరుడు కావలెను

➾ కాపు / డాక్టర్ / MBBS / MD / 27 / 5'3/ తెలుపు / వధువుకు తగిన డాక్టర్ వరుడు కావలెను. అన్ని కులాల వారి పెళ్ళి సంబంధాలు కొరకు సంప్ర॥ శోట రవినాయుడు, మధువర్షిణీ మ్యారేజస్, ఒంగోలు, సెల్: 9392192193
AJO-233059

CHANGE OF NAME

➾ I, TRIVENI CHIDIPUDI (old name), W/o MARREDDY AYYAPPA REDDY, Resident of D.No : 10-83, Palakendram Bajar, Chinnaparimi, Bapatla District - 522313. A.P. I have Changed My Name as TRIVENI MARREDDY (NEW NAME). W/o MARREDDY AYYAPPA REDDY. Hereafter My Name is know as TRIVENI MARREDDY (NEW NAME). W/o. MARREDDY AYYAPPA REDDY.
AJG-210632

పోయినవి

➾ ఉప్పుటిరెడ్డి సుషిత D/o. ఉప్పుటిరెడ్డి పైపూరా రెడ్డి, డోర్ నెంబర్ : 2-14-117/4ఏ శ్యామలనగర్, 3వ లైన్ ఎక్స్‌టెన్షన్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ నివాసిని అయిన నా యొక్క ఒరిజినల్ పాస్‌పోర్ట్ నంబర్ Z2979452 గా గలది, ది. 31-10-2014 నుండి 30-10-2024 హైదరాబాద్ గా గల ఒరిజినల్ పాస్‌పోర్ట్ ది. 15-02-2025వ తేదీన రాత్రి 10 గంటల సమయంలో మా నాన్నగారు గుంటూరు రైల్వే స్టేషన్ నుండి శ్యామల నగర్‌లోని మా ఇంటి వద్దకు ఆటోలో ప్రయాణించు చుండగా పట్టాభిపురం బ్రిడ్జి ప్రాంతంలో చేతిలో నుండి నా ఒరిజినల్ పాస్‌పోర్ట్ కలిగిన బ్యాగ్ పొరపాటుగా జారి పోయినది. కావున సదరు పాస్‌పోర్ట్ ఎవరికైనా దొరికిన ఎడల దయచేసి పై అడ్రస్‌కు కానీ ఈ క్రింది నెంబరుకు గాని తెలియచేయగలరు. +91 7674812556.
AJG-238751

అమ్మకము

➾ జనరేటర్ అమ్మకమునకు. 110KV కమ్మిన్స్ కంపెనీ ఓల్డ్ జనరేటర్ అమ్మకమునకు కలదు. ఇండియన్ టొబాకో అసోసియేషన్, శ్రీనివాసరావు తోట, 9వ లైన్, గుంటూరు. సంప్ర॥ విజయ్ కుమార్ - 9247336363, 0863-2240085.
SJAA-37



రియల్ ఎస్టేట్

➾ గుంటూరు సిటీ, గోరంట్ల, లాం, అగతవరప్పాడు, రెడ్డిపాలెం, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కంతేరు, కాజా, మరెక్కడైన ప్లాట్స్ అ/కొ సంప్ర॥ జనచైతన్య మా ప్రత్యేకత. 7382396677.
AA-205

➾ AP రాజధాని అమరావతిలో అతి తక్కువ ధరలకే CRDA అప్రూవల్‌తో బ్యాంక్ లోన్‌తో స్పాట్ రిజిస్ట్రేషన్ ప్లాట్లు కలవు. సంప్ర॥ 99591 27008.
AJG-210732

➾ రాజధానికి దగ్గరలో AP ప్రభుత్వము నెలకొలపదలచిన లాజిస్టిక్ పార్కు మరియు వినోద, క్రీడా ప్రాజెక్టులకు అనువైన ప్రాంతంగా గుర్తింపబడిన పర్యాటక కొండవీడు అంతర్జాతీయ ఇస్కాన్ టెంపులు, స్పైసెస్ పార్కులకు దగ్గరలో గల జయకృష్ణ బృందావనం వెంచర్ ఫేస్-1లో, 60 అడుగుల రోడ్డుకు CRDA అప్రూవ్డ్ ప్లాట్లు అమ్మకానికి గలవు. స్పాట్ రిజిస్ట్రేషన్ కలదు. సంప్ర॥ 90523 65959.
AJG-210725

పొలం అమ్మకము

➾ అమరావతి మండలము, మునుగోడు గ్రామము దగ్గర రోడ్డు ప్రక్కనే 1-80, 1-30, 0-70 సెంట్లు నీళ్ళ బావి కలిగిన మెట్టభూమి అమ్మబడును. Cell No : 99896 91580, 9949284105.
AJG-210733

PLOT FOR SALE

➾ తిరుపతి బస్టాండుకు 7Kms, రైల్వే స్టేషన్‌కు 8Kms, దూరంలో మంగళం లోని TUDA Plots లో 40 అడుగుల రోడ్డుకి తూర్పు ముఖము కలిగి చుట్టూ ఇళ్ళ మధ్యన 75 అంకణముల Plot అమ్మబడును. Ph. 98668 58628.
AJG-2097

➾ చిలకలూరిపేట to గుంటూరు హైవేలో గణపవరం బ్రిడ్జి దగ్గర 132 మీ., 167 పొడవు గల 50 సెంట్ల స్థలం అమ్మకానికి కలదు. ల్యాండ్ కన్వర్షన్ కూడా అయినది. సంప్ర॥ 81796 59495.
AJG-210676

➾ 300 sq.yds., 30 ft. x 90 ft., North, South Roads, Commercial Plot near Gold & Mallika Hospitals, Old Club Road, Kothapet, Guntur. Cont.: 9963779802, 8309660263
AJV-4669

ఇల్లు అమ్మకము

➾ తెనాలి తాలుకా, దుగ్గిరాలలోని గణేష్‌పురం, తిరుపతమ్మ గుడి వెనుక వైపు 3 సెంట్లు స్థలంలో నిర్మించిన 2 పోర్షన్ల బిల్డింగ్ (ఈస్ట్ ఫేస్) అమ్మకం. సంప్ర: 98488 21475
AJB-235066

➾ గుంటూరు జిల్లా (పంచారామాలలో మొదటిది) అమరావతిలో పెద్ద గుడి దగ్గర మెయిన్ రోడ్‌లో ఇల్లు అమ్మబడును. సెల్ నెం:63036 38484 (హరిబాబు)
AJB- 235054

FLAT FOR SALE

➾ గుంటూరు JKC కాలేజికి దగ్గరలో 2-BED ROOM ఫ్లాట్, West Facing, కార్ పార్కింగ్ సౌకర్యంతో అమ్మకానికి కలదు. సంప్ర॥ 70139 51592.
AJG-204398

➾ తెనాలి పాండురంగపేట, ఘంటావారి వీధిలో కళ్యం రెసిడెన్సి నందు 3BHK డీలక్స్ ఫ్లాట్లు అమ్మకమునకు కలవు. సంప్ర॥ 8886209575, 9440924300
AJG-210625

➾ తెనాలి చెంచుపేట అమరావతి ప్లాట్స్ తూర్పు ఫేస్ కలిగిన 350గల లో 3అంతస్తుల బిల్డింగు మరియు మార్గ్ అపార్ట్‌మెంట్‌లో 2BHK 2 ఫ్లాట్స్ అమ్మకం. సెల్ : 9492709987
AJG-210624

అద్దెకు

➾ నరసరావుపేట టౌన్, కొటప్పకొండ రోడ్డు, నవయుగ కన్వెన్షన్ ఎదుట, పడమర ఫేస్‌లో 30X115 కొలతలు గల G+1 with 20X30 పెంట్ హౌస్ కలిగిన భవనం కాలేజిలకు, హాస్టల్స్‌కు, ఆఫీసులకు ఏకమొత్తంగా అద్దెకివ్వబడును. Cont : 63049 83950
AJG-210350

➾ 30X55, 184 గజములు, ఉత్తరం ఫేస్, 2 బిల్డింగ్‌లు కల్గిన స్థలం, అమ్మకానికి కలదు. (హాస్పిటల్, స్కూల్, హాస్టల్‌కి అనుకూలం) ప్రస్తుతం 5 కాపురాలు నివాసం ఉన్నారు. గుంటూరు, కొత్తపేట శివాలయం ఎదురు వీధి, 12-14-7, రాఘవేంద్ర హాస్పిటల్ దగ్గర, సంప్ర॥ 99855 11611.
AJG-210707

➾ అంకమ్మనగర్ మెయిన్ రోడ్ SP గారి బంగ్లా ఎదురు 24 గం॥ మంచి నీటితో ఫ్యామిలీకు, బ్యాచిలర్స్‌కు, వెస్ట్రన్ బైప్, టాయిలెట్స్‌తో రెండు గదుల పోర్షన్ అద్దెకు గలదు. సంప్ర॥ 99591 25860.
RK-2082

ఆంధ్రజ్యోతిలో క్లాసిఫైడ్ ప్రకటనల కొరకు
ఈ క్రింది నెంబరును సంప్రదించగలరు
99854 03281
సమయం :
ఉ॥ 10:00 గం॥ల నుండి
సా॥ 06:00 గం॥ల వరకు
(సోమవారం నుండి శనివారం వరకు)

➾ ఆటోనగర్ నందు 3rd Phaseలో కమర్షియల్ మరియు Godown నిమిత్తం కొత్తగా Construction చేయబడిన Building అద్దెకు ఇవ్వబడును. Each Floor: 16000 Sft కలిగియున్న ఈ Building నందు మూడు ఫ్లోర్లు అద్దెకు ఇవ్వబడును. అనగా మొత్తం 48000 SFT అద్దెకు ఇవ్వబడును. Car పార్కింగ్ సౌకర్యం Cellar నందు కలియున్నది. ఫ్రైట్ (Goods) Lift మరియు Passenger Lift సౌకర్యం కలదు. మహానాడు రోడ్డు మరియు HT-AYUSH HOSPITAL రోడ్డుకి అతి సమీపంలో ఉన్నది. ✆ 96526 26777, 92468 48505
AJB- 235029

చెదల నివారణ

➾ చెదపురుగులు, బొద్దింకల నివారణ 5 సం॥ గ్యారంటీ AN ISO 9001-2015 సర్టిఫైడ్ కంపెనీ లాన్సర్ పెస్ట్ కంట్రోల్, పట్నం బజారు, గుంటూరు. ఫోన్ : 8978672824, 9848131213
AA-206

బోర్ వెల్స్

➾ విజయ బోర్ వెల్స్ : 4-1/2, 6-1/2; 7" & 8" అంగుళం బోర్లు & క్లీనింగ్ సరసమైన ధరలకు వేయబడును. గుంటూరు. సంప్ర॥ 98662 22717, 98481 83887.
AAA-9752

బిల్డింగ్ డిమాలిష్

➾ పాత బిల్డింగ్స్, పెంకుటిళ్ళు, రేకుల షెడ్లు, పగలకొట్టబడును మరియు పాత కలప, ఐరన్ రేకులు, సిమెంట్ రేకులు కొనబడును. ఫోన్ : 9849481424, 80746 77449.
AJG-210666

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/ యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

సదా మీ సేవలో



అచిరకాలంలోనే అశేష ప్రజాదరణ చూరగొన్న ఆంధ్రజ్యోతి కి చందాదారులుగా చేరాలనుకుంటున్నారా!

ఈ ఫోన్ నెంబర్లకు ఫోన్ చేసి చెపితే చాలు మా సిబ్బంది తక్షణం మీకు పత్రిక అందే ఏర్పాటు చేస్తారు. అంతేకాదు. పత్రిక పంపిణీలో మీరు ఏమైనా అసౌకర్యం ఎదుర్కొంటున్న యెడల నిస్సంకోచంగా ఫోన్ చేసి చెప్పవచ్చు. మా సిబ్బంది సదా మీ సేవకు సిద్ధంగా ఉంటారు

గుంటూరు 1 టౌన్	- 97036 18725
గుంటూరు 2 టౌన్	- 99854 01056
తెనాలి	- 99854 11202
నరసరావుపేట	- 99854 11206
బాపట్ల	- 99663 35084
పిడుగురాళ్ళ	- 93909 05725
మంగళగిరి	- 93986 73618
అమరావతి	- 95027 86195
పొన్నూరు	- 97042 99094
రేపల్లె	- 99854 12254
చిలకలూరిపేట	- 98852 71281
వినుకొండ	- 99662 50266
మాచర్ల	- 88861 19952
సత్తెనపల్లి	- 91103 23914
ప్రత్తిపాడు	- 63004 34285

సర్క్యులేషన్ మేనేజర్ : 99854 11214

ఇట్లు: బ్రాంచ్ మేనేజర్

నాలుగేళ్ల బాలికపై వృద్ధుడి అత్యాచారయత్నం

మేడికొండూరు, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): అభంశుభం తెలియని నాలుగేళ్ల బాలికపై ఒక కామాంధుడు అత్యాచారయత్నం చేసిన ఘటన మేడికొండూరు మండలం మందపాడు గ్రామంలో శనివారం జరిగింది. స్థానిక పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. మందపాడు గ్రామంలో గంగోలు రాజు (52) అనే వ్యక్తి తన ఇంటి సమీపంలో ఆడుకుంటున్న నాలుగేళ్ల బాలికకు చాక్లెట్ ఇస్తా నని ఆశ చూపి తన ఇంటికి తీసుకువెళ్లాడు. బాలిక పట్ల అసభ్యంగా ప్రవర్తించాడు. కొంత సేపటి నుంచి బాలిక కనిపించకపోవడంతో ఆమె తల్లి సమీప ప్రాంతంలో వెతికింది. బాలికతో ఆడుకునే మరో బాలిక ఇచ్చిన సమాచారంతో గంగోలు రాజు ఇంటికి వెళ్లి చూసింది. తన కూతురి పట్ల రాజు వికృత చేష్టలు చూసి బయపడిపోయింది. వెంటనే తన కుమార్తెను తీసుకుని బయటకు పరుగులు తీసింది. జరిగిన విషయాన్ని స్థానికులకు చెప్పడంతో.. కోపోద్రిక్తులైన వారు రాజుని బంధించి మేడికొండూరు పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకొని స్టేషన్‌కు తరలించారు. కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు. నిందితుడు రాజు నేర చరితుడని మందపాడు గ్రామంలో 2006లో జరిగిన హత్య కేసులో ముద్దాయని పోలీసులు తెలిపారు. పాపను చికిత్స నిమిత్తం గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

ఉపాధి వేతనం రూ.300 అందాలి

● రోజుకు 90 వేల మంది శ్రామికులకు పనులు కల్పించాలి ● పల్నాడు కలెక్టర్ పి.అరుణ్‌బాబు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

నరసరావుపేట, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో ఉపాధి హామీ శ్రామికుల సగటు వేతనం రూ.300 పైనే ఉండేలా పనులు చేపట్టాలని, రోజుకు 90 వేల మందికి ఉపాధి కల్పించాలని కలెక్టర్ పి.అరుణ్‌బాబు అధికారులను ఆదేశించారు. ఉపాధి పని దినాల్లో.. భారీగా కోత.. అనే శీర్షికతో ఆంధ్రజ్యోతిలో వెలవడిన కథనంపై కలెక్టర్ స్పందిం చారు. కలెక్టరేట్‌లో శనివారం ఉపాధి పనుల అమలుపై సమీక్షించారు. రోజుకు 90 వేల శ్రామికులకు ఉపాధి కల్పిం చడం లక్ష్యంగా నిర్దేశించగా సగటున 50 శాతం మంది మా త్రమే ఉపాధి పొందుతున్నారన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్లు, ఏపీఎంలు ఉపాధి కల్పనలో రోజు వారీ లక్ష్యాలను చేరుకునేలా కృషి చేయాలని ఆదేశించారు. జిల్లాకు మంజూరైన 6,500 ఫాం పాండ్లకు గానూ 2,200 పాండ్ల నిర్మాణానికి అనుమతులు పొందాల్సి ఉందన్నారు. ఇప్పటికే అనుమతులు పొందిన 4,341 పాండ్ల నిర్మాణాలు.. దాదాపు 12,000 కి.మీ మేరకు కాల్వల పూడిక తీత పనులు, 553 చెరువుల పునరుద్ధరణ పనులను వేగవంతం చేయాలని దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో డీఆర్వో మురళి, జిల్లా అటవీ అధికారి కృష్ణ ప్రియ, డ్వామా పీడీ సిద్ధ లింగ మూర్తి, డీఆర్డీఏ పీడీ ఝాన్సీ రాణి, ఎంపీడీవోలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ అరుణ్‌బాబు

సంగీత ప్రదర్శనలో ముగ్గురికి గిన్నిస్ రికార్డు

తెనాలి అర్బన్, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): పట్టణానికి చెందిన ఇద్దరు బాలికలు, బాలుడు గిన్నిస్ రికార్డు సాధించారు. 2024 డిసెంబరులో జరిగిన ప్రపంచస్థాయి సంగీత ప్రదర్శనలో వీరు పాల్గొన్నారు. 18 దేశాల నుంచి 1,046 మంది కీబోర్డు వాయిద్యం ప్రదర్శించారు. ఈ ప్రదర్శనలో పాల్గొన్న బాలుడు నిశ్శంకరరావు అభిషేక్, బాలికలు యంద్రపాటి నయనశ్రీ, మౌనిక గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు సాధించారు. ఇటీవల విజయవాడలో జరిగిన కార్యక్రమంలో గిన్నిస్ సంస్థ ప్రతినిధుల నుండి సర్టిఫికెట్, మెడల్ అందుకున్నారు. వీరు హలెల్ మ్యూజిక్ స్కూల్ అగస్టీన్ వద్ద శిక్షణ పొందారు. గిన్నిస్ రికార్డు అందుకున్న వారిని పలువురు అభినందించారు.



గిన్నిస్ రికార్డులు అందుకుంటున్న బాలికలు యంద్రపాటి నయనశ్రీ, మౌనిక, బాలుడు నిశ్శంకరరావు అభిషేక్

భార్యపై అనుమానంతో పక్కింటి వ్యక్తిపై కత్తితో దాడి

రేపల్లె, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని 5వ వార్డులో నివాసం ఉంటున్న దేవరకొండ కోటి అనే వ్యక్తి శనివారం పక్కింట్లో ఉంటున్న దేవరపల్లి నవీన్ అనే వ్యక్తిపై కత్తితో దాడి చేయడంతో అతను తీవ్రంగా గాయపడ్డాడు. సీఐ మల్లికార్జునరావు వివరాల మేరకు.. దేవరకొండ కోటి తన భార్యకు, నవీన్‌కు అక్రమ సంబంధం ఉందని అనుమానం పెంచుకున్నాడు. ఈ క్రమంలో నవీన్‌ను కత్తితో విచక్షణా రహితంగా నరికాడు. స్థానికులు గుర్తించి తీవ్రంగా గాయపడిన నవీన్‌ను ప్రభుత్వ వైద్యశాలకు తీసుకెళ్లారు. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం అతనిని గుంటూరు తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

వడ గాల్పులకు వృద్ధుడి మృతి

బెల్లంకొండ, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వెంకటాయపాలెంలో శనివారం మధ్యాహ్నం వడగాల్పులకు వృద్ధుడు చిన్న సుబ్బయ్య (81) మృతి చెందాడు. వడ గాల్పులకు తట్టుకోలేక అతను మృతి చెందినట్లు కుటుంబసభ్యులు తెలిపారు.

అప్పుల బాధతో రైతు ఆత్మహత్య



పులుసు వీరారెడ్డి (ఫైల్‌ఫోటో)

వెల్దుర్తి, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): అప్పుల బాధ తాళలేక రైతు ఆత్మహత్య చేసుకున్న ఘటన వెల్దుర్తిలో శుక్రవారం రాత్రి జరిగింది. గ్రామానికి చెందిన పులుసు వీరారెడ్డి (40) తన రెండెకరాలతో పాటు మరో ఎనిమిది ఎకరాలు కౌలుకు తీసుకొని పత్తి, మిర్చి పంటలు సాగు చేశాడు. మూడేళ్లుగా పంటలు సరిగా పండక సుమారు రూ.25 లక్షలు దాకా అప్పులు పేరుకుపోయాయి. దీంతో మనస్తాపం చెందిన వీరారెడ్డి పొలానికి వెళ్లి చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. చీకటి పడుతున్నప్పటికీ అతను తిరిగి ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు పొలానికి వెళ్లి చూడగా వీరారెడ్డి విగతజీవిగా కనిపించాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని మాచర్ల పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మృతునికి భార్య పిచ్చమ్మ, ఇద్దరు కొడుకులున్నారు.

నవ్వినందుకు ఇంటిపై దాడి

● కంతేరులో ఇరువర్గాల వివాదం
● పోలీసులపై వైసీపీ ఎంపీటీసీ దురుసు ప్రవర్తన

తాడికొండ(కంతేరు)ఏప్రిల్ 26(ఆంధ్రజ్యోతి): పాఠశాలలో చదువుకునే విద్యార్థుల మధ్య జరిగిన గొడవ.. ఇరువర్గాల మధ్య వివాదానికి కారణమైంది. పాఠశాలలో దళిత సామాజిక వర్గానికి చెందిన విద్యార్థులు కొట్టుకోవడంతో వారిని చూసి నవ్వాడనే కారణంతో మరో సామాజిక వర్గానికి చెందిన విద్యార్థి ఇంటిపైకి దాడి చేసిన ఘటన తాడికొండ మండలం కంతేరు గ్రామంలో శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన వారు.. మరో వర్గానికి చెందిన వారి ఇంటిలో మహిళను, ఆమె కొడుకుపై దాడి చేసి, దుర్భాషలాడి చంపేస్తామని హెచ్చరించారు. ఇరువర్గాల మధ్య వివాదం జరుగుతున్న విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి వెళ్లి వారిని పంపించి వేశారు. దళిత వర్గానికి చెందిన యువకులపై అకారణంగా మరోవర్గం దాడి చేశారని పోలీసులకు ఫిర్యాదు చేశారు. కాగా, వైసీపీ ఎంపీటీసీ వలపర్ల కల్పన దళిత సంఘాలతో కలిసి శనివారం మధ్యాహ్నం పోలీస్ స్టేషన్ వద్దకు చేరుకొని, తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేయడంతో పాటు పోలీసులపై దురుసుగా ప్రవర్తించారు. విషయం తెలుసుకున్న సీఐ వాసు స్టేషన్‌కు చేరుకొని వారితో మాట్లాడారు. ఫిర్యాదు ఇవ్వకుండా కేసు నమోదు ఎలా చెస్తామని సీఐ ప్రశ్నించారు. అనంతరం వారు దళిత సంఘాల నాయకులతో కలిసి ఫిర్యాదు చేశారు. రెండవ వర్గానికి చెందిన మహిళ తనపై దాడి చేసి, అసభ్యంగా ప్రవర్తించారని పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.



పోలీసులపై దురుసుగా మాట్లాడుతున్న వైసీపీ ఎంపీటీసీ వలపర్ల కల్పన

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.4.25 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్ (కిలో)	130, 139, 150
చికెన్ విత్ స్కిన్(కిలో)	248.00
చికెన్ స్కిన్ లెస్(కిలో)	258.00

పల్నాడు వార్తలు

మాచర్ల ◆ గురజాల ◆ సత్తెనపల్లి ◆ పెదకూరపాడు

ఆంధ్రజ్యోతి
దినపత్రికలో అన్ని రకముల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
సంప్ర॥ 99854 11225 | 99854 01330
99854 01690 | 99854 77867

నెలాఖరు లోపు ఈకేవైసీ చేయించుకోండి

మాచవరం, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): ఏప్రిల్ నెలాఖరు లోపు ఈకేవైసీ చేయించు కోవాలని. లేకుంటే వారికి రేషన్ సరుకులు రావని డిప్యూటీ తహసీల్దార్ స్రవంతి శనివారం తెలిపారు. ఇప్పటికే అన్ని గ్రామాల డీలర్ల వద్ద ఈకేవైసీ చేయించుకోవాల్సిన వారి జాబితాలు ఉన్నాయని, ఆయా గ్రామాల ప్రజలు డీలర్లను సంప్రదించి తప్పనిసరిగా ఈకేవైసీ చేయించుకోవాలని సూచించారు.



నరసింగపాడులో ప్రత్యేక అలంకరణలో మరకతలింగ చంద్ర మౌళేశ్వర స్వామి, ప్రత్యేక అలంకరణలో గంగా అన్నపూర్ణాదేవి

మరకతలింగ చంద్రమౌళేశ్వరునికి ప్రత్యేక పూజలు

నకరికల్లు, ఏప్రిల్ 26(ఆంధ్రజ్యోతి): మాసశివరాత్రిని పురస్కరించుకొని శనివారం మరకతలింగ చంద్రమౌళేశ్వర స్వామి దేవాలయంలో భక్తులు శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారిని, అమ్మవారిని విశేషంగా అలంకరించారు. రుద్రహోమం, చండీహోమం, మహన్యాస పూర్వక రుద్రాభిషేకం చేశారు. మహిళలు అమ్మవారికి కుంకుమ పూజలు చేశారు. పూజా కార్యక్రమాలను ఆలయ ధర్మకర్త పమిడిమర్రి శ్రీనివాసశర్మ నిర్వహించారు.



తాగునీటి సమస్యను వివరిస్తున్న దాచేపల్లి చెంచుకాలనీ వాసులు

మంచినీరు ఇచ్చి పుణ్యం కట్టుకోండయ్యా...

దాచేపల్లి, ఏప్రిల్ 26(ఆంధ్రజ్యోతి): కూలీనాలీ చేసుకొని బతుకుతున్నాం.. ఓ బిందెడు మంచినీరు ఇచ్చి ఆదుకోవాలని దాచేపల్లి నగర పంచాయతీలోని 9, 10 వార్డులకు చెందిన చెంచుకాలనీ వాసులు మునిసిపల్ అధికారులను కోరుతున్నారు. శనివారం కాలనీవాసులు మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా కాలనీలో గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్నామని తెలిపారు. వేసవికాలం వచ్చిందంటే తమకు తాగు నీటి కష్టాలు వెంటాడుతున్నాయని వారు వివరించారు. సుమారుగా 70 కుటుంబాలు అక్కడ నివాసం ఉంటున్నాయి. తాగునీటి కోసం అధికారులకు వివరించినా, రాజకీయ నాయకులకు ఫిర్యాదు చేసినా తమ గోడు ఆలకించటం లేదని వాపోయారు. బిందెడు నీటి కోసం కిలోమీటర్ల దూరం నడిచి నీరు తెచ్చుకోవటం కష్టంగా ఉందని వివరించారు. శాశ్వత పరిష్కారంగా తమ కాలనీ వద్ద బోరు వేసి వాటర్ ట్యాంక్ నిర్మించాలని వారు కోరుతున్నారు.

అన్నదాన కార్యక్రమం ప్రారంభం

దాచేపల్లి, ఏప్రిల్ 26(ఆంధ్రజ్యోతి): దాచేపల్లిలోని గ్రామ దేవత శ్రీ వీర్లంకమ్మ తల్లి దేవాలయంలో ఐదు రోజుల పాటు జరిగే వివిధ కార్యక్రమాలకు హాజరయ్యే భక్తులు, రైతులకు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యుడు కొప్పుల గిరీష్ కుమార్ ఆధ్వర్యంలో ఐదు రోజులపాటు భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. 25వ తేదీ నుంచి 30వరకు జరిగే ఈ కొలుపులకు లక్షమందికిపైగా భక్తులు పాల్గొంటారని అంచనా. ఈ కార్యక్రమాలను కూటమి నేతలు తంగెళ్ళ శ్రీనివాసరావు, బెల్లంకొండ బద్రి, సొసైటీ నారాయణ, మునగ నిమ్మయ్య, కోట సాయికుమార్, వలి, కూరాకుల నాగేశ్వరరావు, రుద్రాల అచ్చారావు, తోట నాగేశ్వరరావు, పగడాల భాస్కరరావు, కొప్పుల నాగేశ్వరరావు, అంబటి మల్లి, నర్రా పుల్లయ్య, తోట వెంకటేశ్వర్లు పర్యవేక్షిస్తున్నారు.

పాడి రైతులకు చెక్కుల అందజేత

మాచవరం, ఏప్రిల్ 26(ఆంధ్రజ్యోతి): మండలంలోని రేగులగడ్డలో సంగం డెయిరీ పశువుల సంక్షేమ పథకం కింద రూ 3.45 లక్షల చెక్కులను పాడి రైతులకు శనివారం అందజేశారు. గ్రామానికి చెందిన పాడిరైతులు సంగండెయిరీలో వారి పశువులకు బీమా సభ్యులుగా చేరారు. ఈ రైతుల గేదెలు మృతి చెందడంతో వారికి నగదు చెక్కులు అందజేశారు. కార్యక్రమంలో సంగం డెయిరీ పల్నాడు జోనల్ మేనేజర్ కత్రి నరేష్, డైరెక్టర్ పులుకూరి శ్రీనివాసరావు, గంగిరెడ్డిపాలెం పాల శీతలీకరణ కేంద్రం మేనేజర్ కర్రి శ్రీనివాసరావు, డాక్టర్ ఆంజనేయులు, ఫీల్డ్ సూపర్‌వైజర్ వెంకటేశ్వర్లు, సాయితేజ, పిచ్చయ్య, నాగేశ్వరరావు, వీరాంజనేయులు పాల్గొన్నారు.

రేపటి నుంచి వేసవి శిక్షణ శిబిరం

సత్తెనపల్లి, ఏప్రిల్ 26(ఆంధ్రజ్యోతి): స్థానిక శాఖా గ్రంథాలయంలో ఈనెల 28 నుంచి జూన్ 6వ తేదీ వరకు వేసవి శిక్షణా శిబిరాన్ని నిర్వహించనున్నట్లు గ్రంథాలయ అధికారి వీ వాణి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కథలు చెప్పటం, చదివించటం, డ్రాయింగ్, జనరల్ నాలెడ్జి, వివిధ అంశాలపై విద్యార్థులకు శిక్షణ ఇస్తామన్నారు. తల్లిదండ్రులు ఈ శిక్షణా శిబిరానికి పంపించాలన్నారు.

అమరావతిలో..

అమరావతి, ఏప్రిల్ 26(ఆంధ్రజ్యోతి): ఈనెల 28వ తేదీ నుండి స్థానిక శాఖా గ్రంథాయలయంలో 40రోజులపాటు విద్యార్థులకు విజ్ఞాన శిబిరం జరుగుతుందని గ్రంథాలయాధికారి ఎం.వెంకాయమ్మ తెలిపారు. ఉదయం 8గంటల నుండి మధ్యాహ్నం 12వరకు వివిధ అంశాలపై శిక్షణ ఇస్తామన్నారు.

దుర్గిలో..

దుర్గి, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): దుర్గి శాఖా గ్రంథాలయంలో ఈనెల 28నుంచి జూన్ 6వ తేదీవరకు గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించనున్నట్లు గ్రంథాలయాధికారి వేణుగోపి తెలిపారు. ఉదయం 8 నుంచి 11 గంటల వరకు వారోత్సవాలను నిర్వహించనున్నట్లు చెప్పారు.

షార్ట్‌సర్క్యూట్‌తో పంటపొలం దగ్ధం

● రూ.8లక్షల నష్టం

రాజుపాలెం, ఏప్రిల్ 26(ఆంధ్రజ్యోతి): షార్ట్ సర్క్యూట్‌తో పంట పొలం దగ్ధమైన సంఘటన మండలంలోని ఆకులగణపవరం గ్రామంలో శనివారం జరిగింది. గ్రామానికి చెందిన నర్రా హనుమంతరావుకు చెందిన పొలంలో బొప్పాయి, టేకు, నిమ్మచెట్లు, మామిడి, ఉసిరి, కొబ్బరిచెట్లు సాగు చేస్తున్నాడు. పొలంలో ఉన్న విద్యుత్ సర్క్యూట్‌తో పొలం దగ్ధమైంది. ఈ సంఘటనలో టెకుచెట్లు 40, నిమ్మచెట్లు 40, బొప్పాయిచెట్లు 30, మామిడిచెట్లు 5, ఉసిరిచెట్లు 5, కొబ్బరిచెట్లు 6, మోటర్, కేబుల్ దగ్ధమైనట్లు సత్తెనపల్లి ఫైర్ స్టేషన్ అధికారులు తెలిపారు. మొత్తం రూ.8లక్షల ఆస్తినష్టం జరిగినట్లు తెలిపారు.



గణపవరంలో దగ్ధమైన పొలంలో రైతు

పరిహారం.. పరిహాసం

● పులిచింతల ప్రాజెక్ట్ ముంపు గ్రామాలకు అందని పరిహారం
● మాచవరంలో నాలుగు గ్రామాల ప్రజల దుస్థితి
● గ్రామాలను ఖాళీ చేయిస్తున్న అధికారులు
● అనేక పర్యాయాలు అధికారులు, ప్రజాప్రతినిధులకు వినతులు
● కాలం చేస్తున్న కొందరు లబ్ధిదారులు



వేమవరంలో పులిచింతల ప్రాజెక్టు ముంపు జాబితాలో తీసుకున్న ఒక వీధి

మాచవరం, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): పులిచింతల ప్రాజెక్టు నిర్వాసితులకు పరిహారం పరిహాసంగా మారింది. ప్రాజెక్ట్ నిర్మాణ సమయంలో గ్రామాల్లోకి వచ్చిన ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రపంచంలోనే ఎక్కడా లేని విధంగా పరిహారం, వసతులు కల్పిస్తామని ప్రజలను నమ్మించారు. సారవంతమైన భూములు, ఊళ్లను ముంపు జాబితాలోకి తీసుకొని, ఇంత వరకు సమస్యలు పరిష్కరించలేదు. ముఖ్యంగా మాచవరం మండలంలోని రేగులగడ్డ, వెల్లంపల్లి, వేమవరం, గోవిందాపురం గ్రామాల్లో సర్వే చేసి 15 సంవత్సరాలు అవుతోంది. ఈ నాలుగు గ్రామాల్లో మూడు గ్రామాలను పూర్తిగా, వేమవరాన్ని పాక్షికంగా ముంపు జాబితాలోకి తీసుకున్నారు. అప్పట్లో సారవంతమైన భూములను ఎకరానికి రూ.1.50 లక్షల చొప్పున పరిహారం అందజేశారు. ఆయా గ్రామాల్లో గృహాలకు మాత్రం కొంతమేర పరిహారం అందించినప్పటికీ.. ఇంకా వేమవరం గ్రామంలో సుమారు 93 మంది లబ్ధిదారులకు పరిహారం అందలేదు.

కాళ్లరిగేలా కార్యాలయాలకు..

వెల్లంపల్లి గ్రామానికి చెందిన కారుకోళ్ళ నరసింహారావు అనే రైతు పరిహారం కోసం పులిచింతల కార్యాలయం చుట్టూ తిరిగి తిరిగి ఇటీవల మరణించారు. కానీ, ఆయనకు అసైన్డ్ భూమి పరిహారం అందలేదు. రేగులగడ్డ, వెల్లంపల్లి, గోవిందాపురం, వేమవరం గ్రామాల్లో అసైన్డ్ భూములకు ఇంతవరకు పరిహారం అందలేదని లబ్ధిదారులు వాపోతున్నారు. జాబితాలో ఉన్న కొంతమంది చనిపోయారని చెబుతున్నారు. అలాగే గృహాలకు పరిహారం ఇవ్వకుండా పూర్తిగా పడగొడుతున్నారని, పట్టాలు ఇవ్వకుండా ఖాళీ చేయిస్తున్నారని, ప్యాకేజీలు ఇవ్వకుండా గ్రామాలు ఖాళీ చేయిస్తే ఎక్కడ తల దాచుకోవాలంటూ ఆయా గ్రామాల ప్రజలు అధికారులను ప్రశ్నిస్తున్నారు.

పట్టాలు, ప్యాకేజీ ఇవ్వాలి



పులిచింతల ప్రాజెక్టు ముంపు గ్రామం వెల్లంపల్లిలో అప్పట్లో కొంత మందికి పట్టాలు, ప్యాకేజీ ఇచ్చారు. ఇంకా కొంత మందికి రావాల్సి ఉంది. మిగిలి పోయి ఉన్న అసైన్డ్ భూములకు కూడా తక్షణం పరిహారం అందజేయాలి.

- గొర్రె హనుమంతరరావు, వెల్లంపల్లి

93 గృహాలకు పరిహారం అందలేదు



మా గ్రామంలో సుమారు 180 గృహాలను ముంపు జాబితాలోకి తీసుకున్నారు. ఇంకా 93 ఇళ్లకు పరిహారం అందలేదు. అదిగో..ఇదిగో అంటూ అధికారులు కాలయాపన చేస్తున్నారు.

- షేక్ హాలే, వేమవరం

విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉండకూడదు

● పల్నాడు జిల్లా విద్యుత్‌శాఖ ఎస్ఈ డాక్టర్ ప్రత్తిపాటి విజయ కుమార్

నకరికల్లు, ఏప్రిల్ 26(ఆంధ్రజ్యోతి): విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని విద్యుత్ శాఖ అధికారులను ఆ శాఖ పల్నాడు జిల్లా ఎస్ఈ డాక్టర్ ప్రత్తిపాటి విజయకుమార్ ఆదేశించారు. శనివారం మండలంలోని చల్లగుండ్ల విద్యుత్ సబ్ స్టేషన్‌ను ఆయన తనిఖీ చేశారు. వంద శాతం విద్యుత్ రెవెన్యూ వసూలు చేయాలన్నారు. ప్రతి నెల రెండో శనివారం లైన్ మెయిన్‌టెనెన్స్ చేయాలన్నారు. నూతన సర్వీసులను వెంటనే మంజూరుచేయాలన్నారు. అదనపు లోడు క్రమబద్ధీకరణకు అధిక శాతం రాయితీతో ప్రభుత్వం ఇచ్చిన అవకాశాన్ని వినియోగదారులు ఉపయోగించుకోవాలన్నారు. జూన్ 30 లోగా వినియోగదారులందరూ క్రమబద్ధీకరించుకోవాలన్నారు. రూరల్ డీఈఈ పీ వెంకటేశ్వరరెడ్డి, నకరికల్లు ఏఈఈ షేక్ గౌస్ పాల్గొన్నారు.



చల్లగుండ్ల సబ్‌స్టేషన్‌లో రికార్డులను పరిశీలిస్తున్న విద్యుత్ శాఖ ఎస్ఈ డాక్టర్ పీ విజయకుమార్

నాటుసారా.. డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి

క్రోసూరు ఎక్సైజ్ సీఐ తులసి



బెల్లంకొండ: వెంకటాయపాలెంలో ర్యాలీ నిర్వహిస్తున్న ఎక్సైజ్ శాఖ సిబ్బంది

బెల్లంకొండ, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): నాటుసారా, గంజాయి, డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని క్రోసూరు ఎక్సైజ్ సీఐ తులసి పేర్కొన్నారు. శనివారం బెల్లంకొండ మండలంలోని వెంకటాయపాలెంలో అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు ముందుగా సీఐ తులసీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నవోదయం 2.0 నాటుసారా నిర్మూలన దిశగా ఆంధ్రప్రదేశ్‌ను రూపొందించే కార్యక్రమంలో భాగంగా వెంకటాయపాలెంలో అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటుచేసినట్లు తెలిపారు. డ్రగ్స్ సేవించటం వల్ల ఆరోగ్యానికి కలిగే నష్టాలను వివరించారు. సారాయి, డ్రగ్స్ అమ్మిన వారిపై పీడీ యాక్ట్‌తోపాటు కఠినచర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో క్రోసూరు ఎక్సైజ్ ఎస్ఐ, సిబ్బంది, సర్పంచ్ నాగమ్మ, శ్రీరామమూర్తి, గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ శ్రీనివాస నాయక్ పాల్గొన్నారు.

మత్తు పదార్థాల వినియోగంతో జీవితం అంధకారం

● ఎక్సైజ్ సీఐ విజయ కుమార్

సత్తెనపల్లి రూరల్, ఏప్రిల్ 26(ఆంధ్రజ్యోతి): మత్తు పదార్థాల వినియోగంతో జీవితం అంధకారమవుతుందని సత్తెనపల్లి ఎక్సైజ్ సీఐ పీ విజయ కుమార్ అన్నారు. మండలంలోని కంటెపూడి వద్ద గల నలంద ఫార్మసీ కళాశాలలో మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే నష్టాలపై శనివారం విద్యార్థులకు అవగాహన కల్పించారు. వీటిని వినియోగిస్తే జైలు పాలవుతారన్నారు. తద్వారా కుటుంబం చిన్నాభిన్నమవుతుందన్నారు. విద్యార్థులు మద్యం, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. మద్యానికి, డ్రగ్స్‌కు దూరంగా ఉంటామని వారిచేత ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్ఐ నాగలక్ష్మి, స్టేషన్ సిబ్బంది, అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలు ప్రాణాంతకం

పెదకూరపాడు, ఏప్రిల్ 26(ఆంధ్రజ్యోతి): మత్తు పదార్థాలు ప్రాణాంతకమని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సీఐ వీ శ్రీనివాసులు అన్నారు. పెదకూరపాడులో కాకతీయ కళాశాలలో శనివారం మద్యపానం, డ్రగ్స్‌పై అవగాహన కార్యక్రమాన్ని పొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో పెదకూరపాడు ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖ ఎస్ఐ హుస్సేన్, సిబ్బంది రవికుమార్, శ్రీనివాసరావు, షేక్ కరీం తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులచే మద్యపానానికి, డ్రగ్స్‌కు దూరంగా ఉంటామని ప్రతిజ్ఞ చేయించారు.

బాలుర రీజనల్ వాలీబాల్ పోటీల ప్రారంభం

సత్తెనపల్లి, ఏప్రిల్ 26(ఆంధ్రజ్యోతి): మండలంలోని రామకృష్ణాపురం వద్దగల పీఎంశ్రీ కేంద్రియ విద్యాలయంలో హైదరాబాద్ రీజనల్ స్థాయి అండర్-17 బాలుర వాలీబాల్ పోటీలు శనివారం ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి. విజయవాడ -1, 2, ఒంగోలు, తెనాలి, కర్నూలు, వాల్తేరు, బొల్లవరం, కంచనబాద్, అచ్చంపేట, సత్తెనపల్లి, హైదరాబాద్, సీఆర్‌పీఎఫ్, బార్ ఖాన్, వీకేట్, సూర్యలంక, కంభం పీఎంశ్రీ కేంద్రియ విద్యాలయ జట్లు హాజరయ్యాయి. లీగ్ మ్యాచ్‌లో పోటీలు ప్రారంభమయ్యాయి. పోటీల్లో మొత్తం 18 జట్లు పాల్గొనగా ఎనిమిది జట్లు క్వార్టర్ ఫైనల్స్‌కు చేరినట్లు కేంద్రియ విద్యాలయ ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ బీ కిరణ్‌రెడ్డి తెలిపారు. ఆదివారం సెమీ ఫైనల్, ఫైనల్ పోటీలు జరుగుతాయని ఆయన తెలిపారు.



అండర్ - 17 బాలుర వాలీబాల్ పోటీలు జరుగుతున్న దృశ్యం

మృతుడి కుటుంబానికి సంగం డెయిరీ చేయూత

బెల్లంకొండ, ఏప్రిల్ 26(ఆంధ్రజ్యోతి): మండలంలోని నాగిరెడ్డిపాలెం గ్రామానికి చెందిన వజ్రాల సుబ్బారెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. మృతుని కుటుంబానికి సంగం డెయిరీ రూ.60వేల బీమా చెక్కును అందజేసి చేయూత ఇచ్చినట్టు నాగిరెడ్డిపాలెం పాల శీతలీకరణ కేంద్రం ప్రెసిడెంట్, మండల టీడీపీ కోర్ కమిటీ సభ్యుడు వెన్నా సీతారామిరెడ్డి తెలిపారు. సుబ్బారెడ్డి పాల శీతలీకరణ కేంద్రంలో సభ్యుడు కావటంతో ధూళిపాళ్ళ వీరయ్య చౌదరి ట్రస్ట్ ద్వారా ఖాతాదారుల సంక్షేమ నిధి నుంచి మృతుని కుటుంబసభ్యులకు ఆర్థిక సాయం అందించామన్నారు. కార్యక్రమంలో నరసరావుపేట సంగం డెయిరీ జోనల్ మేనేజర్ నరేష్‌బాబు, సూపర్‌వైజర్ సుధీర్‌బాబు, సాయితేజ, గ్రామ టీడీపీ అధ్యక్షుడు బద్దూరి వీరారెడ్డి, మాజీ ఎంపీటీసీ టీ కిచ్చారెడ్డి, చావలి రామకృష్ణ, ఎరుకలయ్య, బద్దూరి సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కార్యాలయాల్లో
దోమల నివారణ చర్యలు

క్రోసూరు, ఏప్రిల్ 26(ఆంధ్రజ్యోతి): మండలంలోని పలు ప్రభుత్వ కార్యాలయాల్లోను, విద్యార్థుల వసతిగృహాల్లోను వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో సోమవారం దోమల నివారణ చర్యలు చేపట్టారు. సత్తెనపల్లి యూనిట్ మలేరియా అధికారి షేక్ బేగ్ ఆధ్వర్యంలో మొలాథియం ద్రావణాన్ని స్ప్రే చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దోమల నివారణ చర్యలు చేపట్టాలని, దోమ తెరలు వాడాలని, ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. ప్రభుత్వ కార్యాలయాలు, ఇళ్లలో కిటికీలకు మెష్‌లు ఏర్పాటు చేసుకోవాలన్నారు. మలేరియా వ్యాధి వ్యాప్తి చెందకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నట్టు తెలిపారు. ఆయన వెంట ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శ్యామ్‌సన్, హెల్త్ సూపర్‌వైజర్ నాగ మల్లేశ్వరరావు, శివుడు, సిబ్బంది ఉన్నారు.

ప్రారంభమైన పోలేరమ్మ జాతర

బెల్లంకొండ, ఏప్రిల్ 26(ఆంధ్రజ్యోతి): బెల్లంకొండ మండలంలోని నాగిరెడ్డిపాలెం గ్రామంలో శనివారం పోలేరమ్మ జాతరను గ్రామస్తులు ప్రారంభించారు. ఉదయాన్నే గ్రామంలో ఉన్న ఆలయాల వద్ద జలబిందెలతో అభిషేకం చేశారు. జాతరలో గ్రామస్తులే కాకుండా ఇతర గ్రామాల నుంచి వచ్చిన భక్తులు, బంధువులు జాతరలో పాల్గొన్నారు. గ్రామంలోని మహిళలందరూ జలబిందెలతో గ్రామంలోని ఆలయాల వద్దకు వెళ్లారు. గ్రామంలోని ఆలయాలను విద్యుత్ దీపాలతో అలంకరించారు.

వీఆర్ఏల సమస్యలను పరిష్కరించాలి

మాచర్లటౌన్, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వీఆర్ఏలు శనివారం మండల రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ బందెల కిరణ్‌కుమార్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తక్షణమే పేస్కేల్ అమలు చేయాలని, ప్రమోషన్లు ఇవ్వాలని, నామినీలుగా ఉన్న వారిని వీఆర్ఏలుగా నియమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏలు మారపాకుల శ్రీనివాసరావు, తీగల రామారావు, బొనిగే ఆనంద్ రాజు, మాచర్ల శిరీషా తదితరులు పాల్గొన్నారు.



వినతిపత్రం అందిస్తున్న వీఆర్ఏలు

ఘనంగా మల్లికార్జున భ్రమరాంబ
నీలకంఠేశ్వరస్వామి వార్షికోత్సవం

రాజుపాలెం, ఏప్రిల్ 26(ఆంధ్రజ్యోతి): మండలంలోని నెమలిపురి గ్రామంలో వున్న మల్లికార్జున భ్రమరాంబ సమేత నీలకంఠేశ్వర స్వామి ఆలయ 21వ వార్షికోత్సవం శనివారం వైభవంగా జరిగింది. ఉదయం నుండే భక్తు లు ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయులు ఆలయంలో ప్రత్యేక పూజలు చేశా రు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

సాగర్ ప్రాజెక్ట్ నీటి సమాచారం

విజయపురిసౌత్, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ నీటి మట్టం శనివారం నాటికి 514.50 అడుగులు ఉంది. ఇది 139.43 టీఎంసీలకు సమానం. ఎస్ఎల్‌బీసీ ద్వారా 1350, మొత్తం ఔట్‌ఫ్లో వాటర్‌గా 1350 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

పులిచింతల..

అచ్చంపేట, ఏప్రిల్ 26(ఆంధ్రజ్యోతి): పులిచింతల ప్రాజెక్టులో శనివారం 26.51 టీఎంసీల నీటి నిల్వ ఉన్నట్లు పులిచింతల ప్రాజెక్టు ఏఈ రాజు తెలిపారు. పవర్ జనరేషన్ ద్వారా 3700 క్యూసెక్కుల నీరు, లీకుల ద్వారా 300 క్యూసెక్కులు, మొత్తం 4వేల క్యూసెక్కుల నీరు దిగువ కృష్ణకు విడుదల అవుతుంది.

ఘనంగా అంకమ్మ తల్లి తిరునాళ్ళ

క్రోసూరు, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): క్రోసూరులోని అంకమ్మ తల్లి తిరునాళ్ళ శనివారం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా తెల్లవారుజాము నుంచే క్రోసూరుతో సహా పరిసర గ్రామాల నుంచి వచ్చిన భక్తులు అమ్మవారి దర్శనం కోసం బారులు తీరారు. మహిళలు పెద్ద సంఖ్యలో ఊరేగింపుగా అమ్మవారికి బోనాలు సమర్పించారు. ఆలయ ప్రాంగణంలో పొంగళ్ళు, మొక్కుబడులు చెల్లించుకున్నారు. ప్రధాన రహదారి నుంచి గ్రామ పంచాయతీ, సచివాలయం మీదుగా ఆలయ ప్రాంగణం వరకు విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు. తిరునాళ్ళ సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిగాయి. సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ కాంద్రు కాశయ్యతో సహా పలువురు టీడీపీ నాయకులను ఆలయ నిర్వాహకులు సత్కరించారు. ప్రముఖ పురోహితులు మేడేపల్లి ఆంజనేయ శాస్త్రి ఆధ్వర్యంలో అమ్మవారికి సహస్రనామ పూజలు, కుంకుమార్చనలు జరిగాయి. ఆలయం వద్ద ఏర్పాటు చేసిన ఎలక్ట్రిక్ ప్రభ విశేషంగా ఆకట్టుకుంది.

9 మంది జూదరుల అరెస్టు

దుర్గి, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ముటుకూరు గ్రామంలో శిథిలావస్థలో ఉన్న గృహంలో పేకాట ఆడుతున్నట్లు సమాచారం అందుకున్న దుర్గి ఎస్ఐ సుధీర్‌కుమార్ శనివారం తన సిబ్బందితో దాడులు నిర్వహించారు. పేకాట ఆడుతున్న 9 మందిని అదుపులోకి తీసుకోవడంతోపాటు వారి నుంచి రూ. 23,720 స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ చెప్పారు. ఆయన వెంట రైటర్ గోపి, సైదులు ఉన్నారు.

వీరబాబు మృతి పార్టీకి తీరనిలోటు



వీరబాబు మృతదేహానికి నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే ప్రవీణ్

అమరావతి, ఏప్రిల్ 26(ఆంధ్రజ్యోతి): ధరణికోట గ్రామానికి చెందిన ఎంపీటీసీ సభ్యుడు, టీడీపీ నాయకుడు నడకుదురు వీరబాబు అనారోగ్యంతో శనివారం గుంటూరులో చికిత్స పొందుతూ మృతిచెందారు. ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ మృతదేహానికి నివాళులర్పించారు. వీరబాబు మృతి టీడీపీకి తీరనిలోటని ప్రవీణ్ అన్నారు. కుటుంబసభ్యులకు తన సానుభూతి తెలిపారు. మండల పార్టీ అధ్యక్షుడు మల్లాది విష్ణు తదితరులు పాల్గొన్నారు.

పవన్‌కల్యాణ్‌కు ఎంపీ అభినందనలు



సివిల్స్‌లో ర్యాంకర్ పవన్‌కల్యాణ్‌ను అభినందిస్తున్న ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు

అచ్చంపేట, ఏప్రిల్ 26(ఆంధ్రజ్యోతి): అత్యుత్తమ ప్రతిభ కనబరచి సివిల్స్‌లో 146వ ర్యాంకు సాధించిన అచ్చంపేట మండలం రుద్రవరం గ్రామానికి చెందిన చల్లా పవన్‌కల్యాణ్‌ను ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు అభినందించారు. భువనేశ్వరి, రమేష్ దంపతుల కుమారుడు పవన్‌కల్యాణ్ సివిల్ సర్వీస్‌కు ఎంపికయ్యారు. పవర్‌కళ్యాణ్ పల్నాడు ప్రాంతానికే కాక తల్లిదండ్రులకు గర్వకారణంగా నిలిచారని ప్రశంసించారు. ప్రజలకు మంచి సేవలు అందించాలని ఎంపీ సూచించారు.

సమీరాకు తహసీల్దార్ అభినందన

మాచర్లటౌన్, ఏప్రి ల్ 26 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల విద్యార్థిని షేక్ సమీరా పదో తరగతి పరీక్షా ఫలితాల్లో 596 మార్కులతో జిల్లాస్థాయిలో ద్వితీయస్థానంలో నిలిచింది. ఈ మేరకు శనివారం పట్టణంలోని మండల రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ బందెల కిరణ్‌కుమార్ ఆధ్వర్యాన సమీరాను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో అల్లి సురేష్, ఆర్ఐ ఇంటూరు అనిల్‌కుమార్, టీచర్ ఆయేషా సుల్తానా తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మాదల మహంకాళీదేవి తిరునాళ్ళ

ముప్పాళ్ళ, ఏప్రిల్ 26(ఆంధ్రజ్యోతి): మండలంలోని మాదలలో మహంకాళీదేవి అమ్మవారి తిరునాళ్ళ శనివారం ఘనంగా జరిగింది. తిరునాళ్ళ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. సత్తెనపల్లి టీడీపీ నియోజకవర్గ నాయకుడు దరువూరి నాగేశ్వరరావు, రావిపాటి మధుబాబు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు. భజనలు, కోలాటం, పాలకచేరీలు భక్తులను ఆకట్టుకున్నాయి.

అప్రకటిత విద్యుత్ కోతలతో అవస్థలు

నకరికల్లు, ఏప్రిల్ 26(ఆంధ్రజ్యోతి): అప్రకటిత విద్యుత్ కోతలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. నకరికల్లు మండలం చేజర్ల సబ్ స్టేషన్ పరిధిలో కుంకలగుంట, చేజర్ల గ్రామాల్లో ఎప్పుడు కరెంటు ఉంటుందో, ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి నెలకొన్నది. రొంపిచర్ల మండలం మర్రిచెట్టుపాలెం సబ్‌స్టేషన్ నుంచి ఈ గ్రామాలకు విద్యుత్ సరఫరా అవుతోంది. తరచూ మరమ్మతుల పేరుతో విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నారు. ఆ సబ్ స్టేషన్ రొంపిచర్ల మండల పరిధిలో, కుంకలగుంట, చేజర్ల గ్రామాలు నకరికల్లు మండల పరిధిలో ఉన్నాయి. శుక్రవారం రాత్రి 8.30 గంటలకు నిలిపివేసిన విద్యుత్ రాత్రికి ఒంటి గంటకుగాని పునరుద్ధరించలేదు. ఇప్పటికైనా విద్యుత్ అంతరాయాలను నివారించాలని ప్రజలు కోరుతున్నారు.

ఏరియా వైద్యశాలపై ఎమ్మెల్యే ఆరా

సత్తెనపల్లి, ఏప్రిల్ 26(ఆంధ్రజ్యోతి): స్థానిక ఏరియా వైద్యశాలలో నెలకొన్న పరిస్థితులపై ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ స్థానిక వైద్యశాల సూపరింటెండెంట్ లక్ష్మణరావును పిలిచి ఆరా తీశారు. ఆస్పత్రిలో రక్తనిల్వల కొరతపై కూడా ఆయన సూపరింటెండెంట్‌తో చర్చించారు. రక్తదాన శిబిరాలు నిర్వహించి రక్తం సేకరించాలని, రోగులకు ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు. పోస్టుమార్టం గది ఎదురుగా ఉన్న పైపులైన్‌లను మార్పించి అక్కడ పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచాలని సూచించారు. ఇంకా ఆస్పత్రి అభివృద్ధికి పలు అంశాలపై కన్నా చర్చించారు.

విద్యాహక్కు చట్టంపై అవగాహన ఉండాలి

కారంపూడి, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): విద్యాహక్కు చట్టంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఎంఈవో రవికుమార్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ అన్ని ప్రైవేటు పాఠశాలల్లో ఐదేళ్లు నిండిన పిల్లలకు ఒకటో తరగతిలో ఉచిత ప్రవేశం కొరకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈనెల 28 నుంచి మే 15వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు విద్యాశాఖా కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

నాయీ బ్రాహ్మణుల సంక్షేమం చంద్రబాబుతోనే సాధ్యం

పెదకూరపాడు, ఏప్రిల్ 26(ఆంధ్రజ్యోతి): నాయీ బ్రాహ్మణుల సంక్షేమం చంద్రబాబుతోనే సాధ్యమని నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ మద్దిరాల గంగాధర్ శనివారం తెలిపారు. ఆలయాల్లో పనిచేసే నాయీ బ్రాహ్మణులకు నెలవారి భృతిని రూ 25వేలకు పెంచుతూ కూటమి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. దేవదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

మోదీ సభకు గురజాల పార్టీ శ్రేణులు సన్నద్ధం

పిడుగురాళ్ల, ఏప్రిల్ 26(ఆంధ్రజ్యోతి): రాజధాని అమరావతి అభివృద్ధి పనుల పునఃప్రారంభానికి మే 2వ తేదీన ప్రధానమంత్రి నరేంద్రమోదీ రాజధాని ప్రాంతంలో పాల్గొనే బహిరంగసభకు గురజాల నియోజకవర్గం నుండి ప్రజలు, పార్టీ శ్రేణుల తరలింపునకు సన్నాహాలు మొదలయ్యాయి. నియోజకవర్గంలోని అన్ని మండలాలు, పట్టణ, గ్రామాల నుండి ప్రజలు, మహిళలను తరలించేందుకు ప్రత్యేక అధికారులను ప్రభుత్వం నియమించింది. పార్టీ శ్రేణులు కూడా ప్రజలను సమీకరించి ప్రత్యేక బస్సులలో సభకు తీసుకెళ్లేందుకు సన్నద్ధమవుతున్నాయి.

చంద్రికకు రూ.లక్ష నగదు చెక్కు అందజేత



రూ. లక్ష నగదు చెక్కును అందుకుంటున్న పావని చంద్రిక

కారంపూడి, ఏప్రిల్ 26(ఆంధ్రజ్యోతి): పదో తరగతి పరీక్షా ఫలితాల్లో 598 మార్కులతో రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో మొదటి ర్యాంకు సాధించిన మండలంలోని ఒప్పిచర్ల జడ్పీహెచ్ఎస్ విద్యార్థిని అంగడి పావని చంద్రికకు ఆలివ్ స్వీట్స్ సంస్థ అధినేత దొరరాజు రూ. లక్ష బహుమతికి అందించారు. శనివారం హైదరాబాద్‌లో ఓ ప్రైవేటు ఛానల్ ఆధ్వర్యాన ఆడిటర్ అప్పికట్ల శ్రీనివాస్ సీతారాం చొరవతో ఈ కార్యక్రమం నిర్వహించారు.

తొలగించారని.. కత్తిరిస్తున్నారు!

ఏపీ ఫైబర్ నెట్ సంస్థ మాజీ ఉద్యోగుల చర్యలతో.. తమకు తిప్పలు తప్పడం లేదని కేబుల్ ఆపరేటర్ల ఆరోపిస్తున్నారు. సంస్థ నుంచి తొలగించారనే ఆక్రోశంతో కొందరు ఉద్యోగులు కేబుల్ వైర్లను తరచూ కత్తిరించడం.. తమకు తలనొప్పిగా మారిందని వాపోతున్నారు. ప్రసారాల అంతరాయంతో.. వినియోగదారుల నుంచి ఒత్తిడి అధికమైందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తామే స్వయంగా మరమ్మతులు చేపడుతున్నప్పటికీ.. మళ్లీ మళ్లీ ఇలాంటి దుశ్చర్యలకు ఉద్యోగులు పాల్పడడం ఏంటని వారు ప్రశ్నిస్తున్నారు. ఈ చర్యలతో తాము తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుందని..ఉన్నతాధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్తున్నారు.

- ఏపీ ఫైబర్ నెట్ కేబుల్ వైర్ల కత్తిరింపు
- సంస్థ మాజీ ఉద్యోగుల పనేనని ఆపరేటర్ల ఆరోపణ
- మరమ్మతులు చేపట్టినా మళ్లీ మళ్లీ అవే దుశ్చర్యలు
- వినియోగదారుల నుంచి ఒత్తిడి, ఆర్థిక నష్టం అంటూ ఆందోళన
- సంస్థ కార్యాలయంలో ఫిర్యాదు చేసినా ఫలితం శూన్యం
- సీఎం దృష్టి సారించి పరిష్కరించాలంటూ వేడుకోలు

అమృతలూరు, ఏప్రిల్, 26 (ఆంధ్రజ్యోతి): ఏపీ ఫైబర్ నెట్ ప్రసారాల అంతరాయానికి ప్రధాన కారణం సంస్థ నుంచి తొలగించిన సిబ్బందే కారణమని కేబుల్ ఆపరేటర్లు ఆరోపిస్తున్నారు. సంస్థలో పని చేసిన అనుభవంతో ఏ కేబుల్ ఎటు వెళ్తుందో.. వారికి కొట్టిన పిండి అని, తమను విధుల నుంచి తొలగించారన్న ఆక్రోశంతో సిబ్బంది వైర్లు కత్తిరిస్తున్నట్లు చెబుతున్నారు. దీంతో రూ. లక్షలు పెట్టుబడి పెట్టి వినియోగదారులకు ప్రసారాలు అందిస్తున్న తాము.. నెల రోజులుగా ప్రసారాల్లో అంతరాయాలు ఏర్పడుతుండటంతో వినియోగదారుల నుంచి ఒత్తిడి తట్టుకోలేకపోతున్నామని కేబుల్ ఆపరేటర్లు వాపోతున్నారు.

పైగా తామే సంఘటితంగా తెగిపోయిన వైర్లను పునరుద్ధరిస్తున్నప్పటికీ మళ్లీమళ్లీ వైర్ల కత్తిరింపులకు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడుతున్న వారిని కఠినంగా శిక్షించాలని కోరుతున్నారు. బాపట్ల, గుంటూరు జిల్లాల్లో బుధ, గురు వారాలు కత్తిరింపులకు గురైన ఏపీఎస్ ఎఫ్ఎల్ కేబుల్స్‌ను ఆయా పరిధిలోని కేబుల్ ఆపరేటర్లు సరిచేసి ప్రసారాలను పునరుద్ధరించారు. యథావిధిగా ప్రసారాలను వస్తున్నట్లు తెలుసుకున్న ఆగంతకులు చెరుకుపల్లి, కర్లపాలెం మధ్యన శుక్రవారం మధ్యాహ్నం వైర్లను కత్తిరించారు. తెనాలి నుంచి ప్రసారాలు ఈ కత్తిరింపులు వల్ల నిలిచిపోలేదుని గ్రహించిన దుండగులు.. తెనాలి సబ్ స్టేషన్ నుంచి వస్తున్న వైర్లను కూడా సాయంత్రం 6.30 గంటల మధ్యలో కత్తిరించారు. దీంతో వేమూరు, రేపల్లె, చెరుకుపల్లి, నిజాంపట్నం, అమృతలూరు, చుం దూరు తదితర మండలాలకు ప్రసారాలు నిలిచిపోయాయి. దీంతో మళ్లీ కేబుల్ ఆపరేటర్లు అర్ధరాత్రి శనివారం తెల్లవారుజాము వరకు కష్టించి ప్రసారాలను పునరుద్ధరించారు.


అర్ధరాత్రి తెగిన ఏపీ ఎస్ఎఫ్ఎల్ వైర్లను స్ప్లైసింగ్ చేస్తున్న కేబుల్ ఆపరేటర్లు

సంస్థ తొలగిస్తే ఆపరేటర్లను ఇబ్బంది పెడతారా?

ఏపీఎస్ఎఫ్ఎల్‌లో అక్రమాలకు పాల్పడిన సిబ్బందిని ఆ సంస్థ తొలగిస్తే.. తమను ఇబ్బంది పెట్టడం ఏంటని కేబుల్ ఆపరేటర్ల ప్రశ్నిస్తున్నారు. తొలగించిన సిబ్బందికి సంస్థ బకాయి ఉంటే.. ఆ సొమ్మును రాబట్టుకునేందుకు ప్రసారాలు అంతరాయం కలిగించడం సబబు కాదని అంటున్నారు. కేబుల్ కత్తిరింపులకు పాల్పడే వారిని గుర్తించేందుకు ఆపరేటర్లు ప్రణాళికలు రూపొందిస్తున్నారు. సీసీ కెమెరాలు డేటా సేకరణతో పాటు నిఘా వ్యవస్థను కూడా ఏర్పాటు చేస్తున్నట్లు చెబుతు న్నారు.

రాష్ట్ర వ్యాప్తంగా ప్రసారాల్లో అంతరాయాలు

సిబ్బంది తొలగింపు కారణంగానే.. ఏపీఎస్ఎఫ్ఎల్ ప్రసారాల్లో రాష్ట్రవ్యాప్తంగా అంతరాయం ఏర్పడుతున్నట్లుగా ఆయా జిల్లాల ఆపరేటర్లు ఏపీఎఫ్‌వోఎఫ్‌కు ఫిర్యాదు చేస్తున్నారు. ఆపరేటర్ల సంఘం విజయవాడలోని సంస్థ కార్యాలయానికి వెళ్లి ఉన్న అధికారులతో తమ సమస్య లను చర్చించినట్లు తెలుస్తోంది. అయితే గత వారం వేమూరు, భట్టిప్రోలు, చెరుకుపల్లి మండలాల ఆపరేటర్లు కొంతమంది ఇదే సమస్యపై ప్రధాన కార్యాలయానికి వెళ్లి ఏకరువు పెట్టగా అక్కడ ఉన్న సిబ్బంది చేతులెత్తేశారని చెబుతున్నారు. మరో నాలుగైదు నెలల వరకు ఆపరేటర్లు సిగ్నల్స్‌లో అం తరాయాలు లేకుండా చూసుకోవాలని చెబుతున్నారని తెలిపారు. సంస్థ సిబ్బందిని నియమించుకునే వరకు ఈ తిప్పలు తప్పవని అంటున్నారు.

ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మానస పుత్రిక ఏపీఎస్ఎఫ్ఎల్ సంస్థ గత వైసీపీ ప్రభుత్వ ప్రారంభం నుంచి ప్రాభవం కోల్పోయింది. కూటమి ప్రభుత్వంలో సంస్థకు పునరుత్తేజం అందిస్తారని ఆ శించిన ఆపరేటర్లు తాజా పరిణామాలతో.. అసలు సంస్థ మనుగడకే ముప్పు వాటిల్లుతుందని ఆందోళ న వ్యక్తం చేస్తున్నారు. సీఎం మరోసారి దృష్టి సారించి సంస్థను గాడిలో పెట్టాలని కోరుతున్నారు.

పశువైద్యులు నిజంగా దేవుళ్లు

-పశువైద్య దినోత్సవంలో కలెక్టర్ నాగలక్ష్మి

గుంటూరు సిటీ, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): 'మొన్న గుంటూరులో ఒక కోడె దూడకు ప్రమాదం జరిగింది. పశువైద్యులు స్పందించిన తీరు చాలా బాగుంది. నోరులేని జీవాల ఆర్తనాదాన్ని అర్థం చేసుకుని వైద్యం చేసే పశువైద్యులు నిజంగా దేవుళ్లు. మా నాన్న కూడా ఒక పశువైద్యుడు అయినందుకు నేను ఎప్పుడూ గర్వపడుతూ ఉంటాను.'అని గుంటూరు జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి పేర్కొన్నారు. గుంటూరులోని కొత్తపేటలో ఉన్న జిల్లా పశుసంవర్ధక శాఖ కార్యాలయంలో జరిగిన వరల్డ్ వెటర్నరీ డే కార్య క్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి ఒ.నరసింహారావు అధ్యక్షత వహిం చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పశువుల ఆరోగ్యం ప్రజల ఆరోగ్యంతో అనుసంధానమై ఉందన్నారు. ప్రతి ఒక్కరూ పశువుల పట్ల ప్రేమ, బాధ్యత కలిగి ఉండాలని కోరారు. సమాజంలో పెంపుడు జంతువులతో పాటు వీధి కుక్కలు, పిల్లుల సంరక్షణకు ప్రజలు తమ వంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు. పశుసంవర్ధశాఖ జిల్లా అధికారి నరసింహారావు మాట్లాడుతూ ప్రపంచ పశు వైద్య దినోత్సం- 2025ను "పశు ఆరోగ్యం ఒక బృందం" అనే థీమ్ తో జరుపుకుంటున్నామని తెలిపారు. జంతువులకు అత్యున్నతస్థాయి సంరక్షణ, నాణ్యమైన ఆరోగ్య సేవలను అందించడానికి పశువైద్య బృందాలు, నిపుణులు కలిసి పనిచేయాలన్నదే ఈ థీమ్ ప్రధాన ఉద్దేశమని వివరించారు. ప్రభుత్వ పశు వైద్యశాలలో నూతన భవనాల నిర్మాణానికి సీఎస్ఆర్ నిధులు ద్వారా రూ.14 లక్షలు కేటాయించినందుకు జిల్లా కలెక్టర్ నాగలక్ష్మీని పశు వైద్యశాలలోని వైద్యులు, ఉద్యోగులు ఘనంగా సన్మానించారు. డిప్యూటీ డైరెక్టర్లు డాక్టర్ కె.వి.వి.సత్యనారాయణ , డాక్టర్. ఎం.రత్నజ్యోతి, ప్రముఖ సర్జన్ లక్కింశెట్టి నాగేశ్వరరావు, రాష్ట్ర వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్స్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ డాక్టర్ వై. ఈశ్వర్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎం. వెంకటేశ్వర్లు, ఆఫీసర్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్. కె. సాంబశివరావ , జిల్లా పశు వైద్య వైద్యులు పాల్గొన్నారు.


గుంటూరు పాలీ క్లినిక్‌లో చికిత్స పొందుతున్న కోడెకు మేత పెడుతున్న జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి

ముగిసిన జాతీయస్థాయి ఎడ్ల బలప్రదర్శన పోటీలు

వినుకొండ టౌన్, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మదమంచిపాటి వీరాంజనేయ స్వామి తిరునాళ్ల సందర్భంగా ఈ నెల 18 నుంచి ప్రారంభమైన జాతీయస్థాయి ఒంగోలు జాతి ఎడ్ల బలప్రదర్శన పోటీలు శుక్రవారంతో ముగిశాయి. సీనియర్స్ విభాగంలో జరిగిన పోటీల్లో నంద్యాలకు చెందిన సిరివెళ్ల గుంపుంమాదిన్నె గ్రామానికి చెందిన కుందుల రాంగోపాల్‌రెడ్డి, పాణ్యం ఎస్.కొత్తూరుకు చెందిన సుబ్రహ్మణ్యేశ్వరెడ్డి ఎడ్లు 3,994 అడుగులు లాగి ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్నాయి. నంద్యాలకు చెందిన బోరెడ్డి కేశవరెడ్డి, ఏఎస్‌పీ సుంకి సాకేత్‌రెడ్డి, సారికారెడ్డికి చెందిన ఎడ్లు 3,939 అడుగులు లాగి 2వ బహుమతి పొందాయి. ప్రకాశం జిల్లా టంగుటూరు, కృష్ణాజిల్లాకు చెందిన మేకా కృష్ణమోహన్, మక్కెన కోటేశ్వర రావులకు చెందిన ఎడ్లు 3,566 అడుగులు లాగి 3వ బహుమతి, బాపట్ల జిల్లా చుండూరు మండలం వేటపాలేనికి చెందిన అత్తోటి శిరిషా చౌదరి, శివకృష్ణచౌదరి, గుంటూరుజిల్లా తాడేపల్లికి చెందిన లంకిరెడ్డి నిక్షత్‌రెడ్డికి చెందిన ఎడ్లు 4వ బహుమతి, గుంటూరు జిల్లా కాకుమాను మండలం కొండబాలశౌరిపాలెంకు చెందిన గూడవల్లి లక్ష్మీదీక్షితాచౌదరి ఎడ్లు 3,176 అడుగులు లాగి 5వ స్థానం కైవసం చేసుకున్నాయి. విజేతలకు రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌తో పాటు ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు, మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి బహుమతులు ప్రదానం చేశారు. మొదటి బహుమతి రూ.1.25లక్షలు, 2వ బహుమతి రూ.లక్ష, 3వ బహుమతి రూ.75వేలును ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు విరాళంగా అందజేశారు. 4వ బహుమతి రూ.65వేలును మురళీకృష్ణ గొర్రెల మండి కో-ఆపరేటివ్ సొసైటీ, 5వ బహుమతి రూ.55వేలు మాజీ మార్కెట్ యార్డు చైర్మన్, ఏనుగుపాలెం సర్పంచ్ మాదినేని ఆంజనేయులు అందజేశారు. పట్టణ సీఐ శోభన్‌బాబు ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, జనసేన నాయకులు, నిర్వాహకులు మక్కెన వెంకట్రావు, అనుమోలు సుబ్బారెడ్డి, మాదాల చిరంజీవి, కుంటా కోటిరెడ్డి, జగ్గారెడ్డి, అక్కిరెడ్డి, గురువారెడ్డి, కుంటా కోటిరెడ్డి, తిప్పిరెడ్డి, అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


వినుకొండ : మొదటి బహుమతిని కైవసం చేసుకున్న నంద్యాల జిల్లా ఎడ్లు

దాచేపల్లిలో ఉత్సాహంగా..

దాచేపల్లి, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): దాచేపల్లి శ్రీ వీర్లంకమ్మ తల్లి ఆలయం 25వ వార్షికోత్సవం సందర్భంగా జరుగుతున్న ఎడ్ల బల ప్రదర్శనలో శుక్రవారం పాల పళ్ల విభాగంలో పోటీలు నిర్వ హించారు. అమరావతి మండలం గిడుగు గ్రామా నికి చెందిన భూతి శ్రీనివాస్, నోసాయపేటకు చెందిన గౌరు కార్తికేయ ఎడ్ల జత 4,250 అడు గులు దూరం లాగి బండ లాగి ప్రథమ స్థానంలో నిలిచాయి. రెండవ స్థానంలో మాచవరం మండలంలో మోర్జంపాడుకు చెందిన కొర్రి గంగారాజు యాదవ్ ఎడ్ల జత 3,609, మూడవ స్థానంలో ఫిరంగిపురం మండలం కండ్రికకు చెందిన కేలం పద్మ నాయుడు ఎడ్ల జత 3,580, బాపట్ల జిల్లా పాండు రంగాపురానికి చెందిన కె.ఏడుకొండలరెడ్డి ఎడ్ల జత 3,500, ఐదవ స్థానంలో పల్నాడు జిల్లా ముప్పాళ్ళ మండలం మాదలకు చెందిన యర్రంశెట్టి సుబ్బారావు ఎడ్ల జత, దాచేపల్లి గ్రామానికి చెందిన యామర్తి శైలేంద్ర 3,103 అడుగుల దూరం లాగి 6వ స్థానంలో నిలిచాయి. ప్రథమ బహుమతి రూ.20 వేలను రామిశెట్టి వెంకటేశ్వర్లు, ఉడుముల కొండారెడ్డి, రెండవ బహుమతి రూ.15వేలు సలాం మేస్త్రి, కేసానుపల్లి జానయ్య, 3వ బహుమతి రూ.10వేలు కొప్పుల వెంకటేశ్వర్లు, గురజాల మల్లిఖార్జునరావు, నాల్గవ ప్రైజ్ రూ.8 వేలు యలమల రామ కోటయ్య, కుమారుడు వెంకటేశ్వర్లు నాగయ్య, 5వ ప్రైజ్ రూ.7వేలు గణితి అమరయ్య మామ చిమటా నాగేశ్వరరావు, 6వ ప్రైజ్ రూ.5వేలు కొప్పుల సీతారామయ్య విజేతలకు నగదుతో పాటు షీల్డ్ కూడా అందజేశారు. కాగా శనివారం జత పళ్ల విభాగంలో 20కి పైగా ఎడ్ల జతలు పోటీల్లో పాల్గొన్నాయి.

పోలీసుల అదుపులో బంగ్లాదేశీయుడు

- క్యాన్సర్ రోగికి సహాయకుడిగా వీసా తీసుకొని వ్యాపార కార్యకలాపాలు
- ఈ నెల 17న రోడ్డు మార్గంలో భారత్‌లోకి ప్రవేశం
- 21న గుంటూరుకు.. దుగ్గిరాలలో పసుపు కొనుగోలు
- లాడ్జిలు, హోటళ్ల తనిఖీల్లో బయటపడిన వ్యవహారం

గుంటూరు, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): వీసా నిబంధనలకు విరుద్ధంగా గుంటూరులో ఉన్న బంగ్లాదేశీయుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇటీవల కశ్మీరులోని పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో పోలీస్ శాఖ అప్రమత్తం కావడమే కాకుండా విదేశీయుల కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసింది. ఉగ్రదాడితో పాటు వచ్చే నెల 2న ఏపీ రాజధానిలో పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనకు ప్రధాని నరేంద్ర మోదీ హాజరవుతున్న విషయం తెలిసిందే. దీంతో పోలీస్ శాఖ అప్రమత్తమైంది. డీజీపీ హరీష్ కుమార్ గుప్త ఆదేశాల మేరకు శనివారం రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో సాయంత్రం నాలుగు నుంచి ఆరు గంటల మధ్య లాడ్జిలు, హోటల్లలో విస్తృత తనిఖీలు నిర్వహించారు. దీనిలో భాగంగా గుంటూరు నగరంలోనూ హోటళ్లు, లాడ్జిలను పోలీసులు జల్లెడ పట్టారు. లాలాపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని మస్తాన్ దర్గా ఎదురుగా ఉన్న సౌత్ ఇన్ హోటల్‌లో సీఐ శివప్రసాద్ ఆధ్వర్యంలో పోలీసులు తనిఖీలు నిర్వహించిన సందర్భంగా అనుమానాస్పదంగా ఉన్న బంగ్లాదేశీయుడిని అదుపులో తీసుకుని, విచారించారు. అతనితోపాటు మరికొందరు పశ్చిమ బెంగాల్ రాష్ట్రానికి చెందిన వారు కూడా ఉన్నారు. బంగ్లాదేశీయుడు రషీద్ (45)ను విచారించగా ఆయన వద్ద పాస్‌పోర్ట్, వీసా ఉన్నాయి. అయితే వీసా నిబంధనలను ఉల్లంఘించినట్లు తేలింది. అతను భారత్ నుంచి పసుపు, మిర్చి, ఉల్లిపాయలు వంటి వాటిని ఎగుమతి వ్యాపారం చేస్తుంటాడు. గతంలో నాలుగైదు సార్లు వ్యాపార కార్యకలాపాల నిమిత్తం భారత్‌కు వచ్చి వెళ్లాడు. ఇదే తరహాలో గతంలో రెండుసార్లు గుంటూరుకు వచ్చి వెళ్లాడు. బంగ్లాదేశ్‌కు చెందిన క్యాన్సర్ రోగికి సహాయకుడిగా వైద్య సేవల కోసం వస్తున్నట్లు వీసా తీసుకున్నాడు. చెన్నైలోని వేలూరు సీఎంసీ ఆసుపత్రిలో క్యాన్సర్ రోగికి వైద్యం చేయించాలని వీసా తీసుకొని.. ఈ నెల 17న రోడ్డు మార్గం ద్వారా రషీద్ భారత్‌లోకి ప్రవేశించాడు. అయితే అతనితో రోగి వచ్చారా లేదా అనేది తెలియరాలేదు. దీనిపై పోలీసు అధికారులు రషీద్‌ను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. బంగ్లాదేశ్ నుంచి పశ్చిమ బెంగాల్‌కు వచ్చి అక్కడ నుంచి కొందరు పసుపు వ్యాపారులను వెంటబెట్టుకొని ఈ నెల 21న గుంటూరు వచ్చాడు. వీసా నిబంధనల ప్రకారం ఆయన జిల్లాలోకి అడుగు పెట్టిన వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వాలి. అదే విధంగా ఆయన ఎక్కడైతే లాడ్జిలో బస చేస్తారో, స్థానిక పోలీస్ స్టేషన్‌లో కూడా సమాచారం ఇవ్వాల్సి ఉంటుంది. అయితే రషీద్ ఇప్పటి వరకు స్పెషల్ బ్రాంచ్‌లో గాని, స్థానిక పోలీస్ స్టేషన్‌కు గాని సమాచారం ఇవ్వలేదు. కనీసం హోటల్ నిర్వాహకులు కూడా పోలీసులకు సమాచారం ఇవ్వలేదు. రషీద్, పశ్చిమ బెంగాల్‌కు చెందిన వ్యాపారులతో కలిసి గుంటూరు జిల్లాలోని దుగ్గిరాలలో గల పసుపు యార్డుకు వెళ్లి పసుపు కొనుగోలు చేసినట్లు గుర్తించారు. అలాగే గతంలో కర్నూలు వెళ్లి ఉల్లిపాయలు కూడా కొనుగోలు చేసి ఎగుమతి చేసినట్లు విచారణలో తేలింది. పసుపు సీజన్ ముగుస్తున్న నేపథ్యంలో మెడికల్ గ్రౌండ్స్‌లో అయితే త్వరగా వీసా వస్తుందనే ఉద్దేశంతో క్యాన్సర్ రోగికి సహాయకుడిగా వీసా తీసుకున్నట్లు రషీద్ చెప్పినట్లు తెలిసింది.

రషీద్ వ్యవహారంతో అప్రమత్తమైన నిఘావర్గాలు

ఒకవైపు కాశ్మీర్లో ఉగ్రదాడి.. మరోవైపు వచ్చేనెల 2న రాజధాని ప్రాంతంలో ప్రధాని పర్యటన నేపథ్యంలో ఇప్పటికే నిఘా వర్గాలు అప్రమత్తమైన నేపథ్యంలో తాజాగా బంగ్లాదేశీయుడు పట్టుబడటం కలకలం రేపింది. ఇప్పటికే స్పెషల్ బ్రాంచ్ వర్గాలు జిల్లా వ్యాప్తంగా విదేశీయుల గురించిన వివరాలను తీస్తున్నారు. ముఖ్యంగా జిల్లాలోకి అత్యధికమంది ఎడ్యుకేషన్ వీసాపై వచ్చిన వారే ఉన్నారు. జిల్లాలోని కేఎల్, విజ్ఞాన్ యూనివర్సిటీలలో విదేశాలకు చెందిన ఎంతో మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. ఆయా యూనివర్సిటీలలో ఆఫ్రికా, నైజీరియా, సూడాన్, బంగ్లాదేశ్, ఇరాన్, ఇరాక్ తదితర దేశాలకు చెందిన విద్యార్థులు చదువుకుంటున్నారు. దీంతో నిఘా వర్గాలు వారందరి వీసాలను పరిశీలిస్తున్నారు. జిల్లాలో సుమారు 389 మంది విద్యార్థులు ఎడ్యుకేషన్ వీసాపై వివిధ దేశాల నుంచి వచ్చి విద్యను అభ్యసిస్తున్నట్లుగా స్పెషల్‌బ్రాంచ్‌లో నమోదయింది. ఇప్పటికే పోలీసులు వారందరి వీసాలపై ఆరా తీస్తున్నారు. ఎడ్యుకేషన్ వీసాపై వచ్చి ఇతర కార్యకలాపాలు ఏమైనా చేస్తున్నారా అనే కోణంలోనూ విచారిస్తున్నారు. అయితే జిల్లాలో ఒక్కరు కూడా పాకిస్తానీయులు లేరని పోలీసు అధికారులు వెల్లడించారు. బంగ్లాదేశీయుడు రషీద్ భారత్‌లోకి కేవలం వ్యాపార దృష్టితోనే, అందులోనూ పాస్‌పోర్ట్, వీసాతోనే ప్రవేశించినప్పటికీ వచ్చిన పని కాకుండా మరో పని చేయడం, అంతేగాక ముందుగా సమాచారం ఇవ్వకపోవడాన్ని పోలీసులు తప్పుపడుతున్నారు.

స్థాయి దిగి.. దివ్యాంగునికి మంత్రి గౌరవం

తెనాలి రూరల్, ఏప్రిల్26 (ఆంధ్రజ్యోతి): దివ్యాంగులకు తగిన గౌరవం ఇస్తూ రాష్ట్ర పౌరసరఫరాల శాఖమంత్రి నాదెండ్లమనోహర్ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు. శనివారం తెనాలి జనసేన పార్టీ కార్యాలయానికి సమస్యలు చెప్పుకునేందుకు వచ్చిన ఓ దివ్యాంగుడి వద్దకు మంత్రి వెళ్లి నేలపైకూర్చుని అతడి సమస్యను సావదానంగా ఆలకించారు. అంతే కాకుండా తక్షణమే పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలిచ్చారు. మంత్రి నన్న భావన లేకుండా సాధారణ మనిషిగా దివ్యాంగుడికి తగిన గౌరవం ఇచ్చిన తీరు అందిరినీ ఆకట్టుకుంది.


దివ్యాంగుని సమస్యను నేలపై కూర్చుని తెలుసుకుంటున్న మంత్రి మనోహర్

15వ ఆర్థిక సంఘం నిధుల రాక

- ప్రధాని మోదీ పర్యటనకు ముందే కేంద్రం విడుదల
- ఉమ్మడి గుంటూరు జిల్లాకు రూ. 120 కోట్లకు పైగా వచ్చే అవకాశం
- 70 శాతం నిధులు గ్రామ పంచాయతీలకే

గుంటూరు, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): గ్రామ పంచాయతీలు, మండల ప్రజాపరిషత్తులు, జిల్లా పరిషత్తు ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న 15వ ఆర్థిక సంఘం నిధులు వచ్చేశాయి. ప్రధాని నరేంద్ర మోదీ వచ్చే శుక్రవారం అమరావతి రాజధాని పర్యటనకు రానుండటంతో కేంద్ర ప్రభుత్వం ముందుగానే వరాల జల్లు కురిపించింది. 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బకాయిలను విడుదల చేసింది. దాదాపుగా రాష్ట్రం మొత్తానికి రూ. 1121. 20 కోట్లు విడుదల చేయడంతో అందులో ఉమ్మడి గుంటూరు జిల్లాకు రూ. 120 కోట్లు పైగానే వస్తాయని పంచాయతీరాజ్ జిల్లా అధికారవర్గాలు అంచనా వేస్తున్నాయి. దాంతో అభివృద్ధి పనులు చేపట్టేందుకు, పెండింగ్ బిల్లులు చెల్లింపులకు ఆర్థికంగా ఉపశమనం కలుగుతుందని చెబుతున్నాయి.

పంచాయతీలు, స్థానిక సంస్థలకు ప్రధానంగా కేంద్రం నుంచి విడుదలయ్యే నిధులే ఆధారం. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఆర్థిక సంఘం నిధులను కూడా పక్కదారి పట్టించింది. దాంతో పంచాయతీలు, మండల పరిషత్తలు, జిల్లాపరిషత్తు ఆర్థికంగా చితికిపోయాయి. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గత ఏడాది ఆఖరులో ఒక దఫా ఆర్థిక సంఘం నిధులు విడుదల చేయడంతో కొంతమేరకు ఉపశమనం లభించింది. తాగునీటి పైపులైన్ల ఏర్పాటు, బ్లీచింగ్ కొనుగోళ్లు, పారిశుద్ధ్యం వంటి అవసరాలకు వినియోగించారు. రెండో విడత నిధుల విడుదల కోసం గత కొన్ని రోజుల నుంచి పంచాయతీరాజ్‌వర్గాలు ఎదురు చూస్తున్నాయి.

15వ ఆర్థిక సంఘం నిధులు విడుదల కావాలంటే కొన్ని షరతులు ఉన్నాయి. ముఖ్యంగా పంచాయతీలు, స్థానిక సంస్థలకు ఎన్నికలు జరిగి పాలకవర్గాలు పరిపాలిస్తుండాలి. ప్రధానంగా ఈ నిధులు బహిరంగ మల విసర్జన రహితంగా గ్రామాలను మార్చడం, చెత్త, వ్యర్థాలను ప్రాసెసింగ్ చేయడం, ఇంకుడు గుంతల ఏర్పాటు, వాటర్ రీసైక్లింగ్‌తో పాటు ఆరోగ్యం, విద్య, వ్యవసాయంలో సంస్కరణలు వంటి వాటికి ఖర్చు పెట్టుకొనే అవకాశం ఉన్నది. పంచాయతీలకు వసూలు జరిగే పన్నులు కేవలం నిర్వహణ, సిబ్బంది జీతాలకే సరిపోతుంటాయి. దీంతో ఏ పని చేయాలన్నా ఆర్థిక సంఘం నిధులపై ఆధారపడుతుంటాయి. 70 శాతం నిధులు పంచాయతీలకు, 20 శాతం నిధులు మండలపరిషత్తులు, 10 శాతం నిధులు జిల్లాపరిషత్తుకు విభజిస్తారు. వచ్చే వారంలోనే ఆయా సంస్థల ట్రెజరీలకు నిధులు జమ అవుతాయని అధికారవర్గాలు చెబుతున్నాయి. దీంతో పంచాయతీల్లో పెద్దఎత్తున మళ్లీ పనులు జరుగుతాయని ప్రజలు భావిస్తున్నారు.

అల్లరి మాయం.. సెల్ మయం

(5వ పేజీ తరువాయి)

మానసిక వైద్య నిపుణులు చెప్తున్నారు. పట్టణాల్లోనే కాకుండా గ్రామీణ ప్రాంతాల్లో ఉండే చిన్నారులు కూడా సెల్‌ఫోన్లకు బానిసలయ్యారు. పైగా తమ పిల్లవాడు అల్లరి చేయకుండా బుద్ధిగా ఉంటాడని వాడికి ఫోను ఉంటే చాలని తల్లిదండ్రులే గొప్పగా చెప్పుకుంటున్నారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. ఏడిస్తే.. అన్నం తినకపోతేనే చేతికి ఫోన్లు ఇవ్వడం మానేసి ఎత్తుకు తిప్పుతూ బయట ప్రపంచాన్ని పరిచయం చేయాలి. ఖాళీ సమయాల్లో వారిని ఇతర పిల్లల మధ్యలో గడిపేలా చేయాలి. అల్లరి అనేది పిల్లలకు ఏది తినాలో, వేటితో ఆడుకోవాలో, చేతుల్లోనివి ఇతరులకు పంచడం, చిన్న వ్యూహాలు వంటి విషయాలను నేర్పుతుంది. ఇలాంటి చర్యల వల్ల మెదడులో అన్ని నాడీకణాలు చురుగ్గా పనిచేస్తాయి. మట్టిలో ఆడుకున్నా ఏ ప్రమాదం ఉండదని మన బాల్యం మనకు నేర్పిన సంగతులు పిల్లలకు అర్థమయ్యేలా చేయాలి.

ఇలా గుర్తించాలి..

ఒత్తిడికి లోనైన పిల్లల ప్రవర్తన వయస్సుల వారీగా విభిన్నంగా ఉంటుంది. స్క్రీన్‌టైమ్‌కు బానిసలై ఒత్తిడికి లోనైన మూడేళ్ల నుంచి ఆరేళ్ల మధ్యవయస్సు గలిగిన పిల్లలు తమకు బాగా దగ్గరివారిని, ఇష్టమైన వస్తువులను అలాగే పట్టుకుని కూర్చుంటారు. ఈ ప్రవర్తన సాధారణం కంటే భిన్నంగా ఉంటుంది. ఆహారం తీసుకోవడం, నిద్రపోయే సమయాల్లో కూడా వేళలు పాటించరు. ఒక్కోసారి నిద్రలో లేని కాసేపు నవ్వడమో.. ఏడవడమో చేసి ఆ తర్వాత తిరిగి నిద్రకు ఉపక్రమిస్తారు. ఎక్కువ భయపడటం, మారం చేయడం, పెద్దవారితో వాదించడం, ఆటలు ఆడకపోవడం వంటి లక్షణాలు కనబడితే జాగ్రత్త పడితే మంచిది.

పెద్దల్లో నెలకొన్న భయాలు

చిన్నారులపై జరుగుతున్న లైంగిక దాడులు, కిడ్నాప్‌లు వంటి భయాలతో చాలామంది తల్లిదండ్రులు పిల్లలను బయటకు తీసుకురావడానికి బయపడి ఇంటికే పరిమితం చేస్తున్నారు. బయటకు తీసుకెళ్లిన సమయంలో పిల్లల అల్లరి చూడటానికి కూర్చోగలం గాని వారిపై దాడి జరుగుతుందన్న భయంతో కూర్చోలేం గదా అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జరుగుతున్న ఘటనలు చూసి అసలు వారికి ఏ వయస్సు నుంచి రక్షణ కల్పించాలో తెలియక తలలు పట్టుకుంటున్నారు. తమ పిల్లలు ఇతర పిల్లలతో కలసి ఆడుకోవాలని తమకు ఉంటుందని కానీ ఏ సమయంలో ఏం జరుగుతుందో అని అర్థం గాక ఇంట్లోనే ఉంచుకుంటున్నామని తల్లిదండ్రులు చెబుతున్నారు.

సమాజంతో మమేకం కావాలి



ఊహ తెలిసిన నాటి నుంచి పిల్లలకు సమాజంతో సంబంధాలు ఏర్పరచాలి. జ్ఞానాన్ని సంపాదించాలంటే సమాజంతో మమేకం తప్ప మరే మార్గం లేదు. టీవీలకు అతుక్కుపోతున్నారు అనుకునే లోపే జీవితాల్లోకి ఫోన్లు, ట్యాబ్‌లు వచ్చాయి. ఒక విధంగా చెప్పాలంటే ప్రస్తుత తరానికి ఇవి శాపంలా మారాయి. వీటి వల్ల అంత చిన్న పిల్లలకు పెద్దగా ఒరిగేది ఏమి లేకపోయినా శారీరక, మానసిక వ్యాధుల భారిన పడతారు. పెద్దలకు.. సమాజానికి దూరంగా ఉంటారు. ఊబకాయం, తలనొప్పి, కంటి చూపు మందగించడం వంటి వాటి గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు.

-డాక్టర్ బీ సతీష్‌కుమార్, సివిల్ సర్జన్, ఆర్ఎమ్‌వో జీజీహెచ్ గుంటూరు

పెద్దలే కారణం



పిల్లల్లో నెలకొన్న సమస్యలకు పెద్దవారే కారణం. మానసిక, ఉద్వేగాత్మక సంతోషం, సత్సంబంధాలు కొరవడిన కుటుంబం జైలు లాంటిది. వస్తు సంపద కోసం వెచ్చించడం మాని పిల్లలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దే బాధ్యతను తీసుకోవాలి. చిన్న వయస్సులో ఆటలకు ప్రాధాన్యం ఇవ్వాలి. ఎట్టి పరిస్థితుల్లో స్మార్ట్‌ఫోన్‌కు దూరం చేయాలి.

-డాక్టర్ వీ వెంకటకిరణ్ మానసిక వైద్య నిపుణుడు, అసిస్టెంట్ ప్రొఫెసర్, గుంటూరు వైద్య కళాశాల

పల్నాడు వార్తలు

◆ నరసరావుపేట ◆ వినుకొండ ◆ చిలకలూరిపేట

ఆంధ్రజ్యోతి
దినపత్రికలో అన్ని రకముల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
సంప్రదించండి: 99854 11226, 99854 11220
99852 07026

గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం

రొంపిచర్ల, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రొంపిచర్ల శాఖా గ్రంథాలయంలో ఈనెల 28వ తేదీ నుంచి జూన్ 6వ తేదీ వరకు వేసవి విజ్ఞాన శిబిరాలు నిర్వహించనున్నట్లు గ్రంథాలయ అధికారి సుబ్బారావు శనివారం తెలిపారు. ప్రతిరోజు ఉద యం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఈ శిబిరం నిర్వహించనున్నట్లు తెలిపారు. వివిధ రకాల పుస్తకాలు అందుబాటులో ఉంటాయన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగించుకోవాలని కోరారు.

నేడు జిల్లా మేజిక్ ఫెస్టివల్

నరసరావుపేట కల్చరల్, ఏప్రిల్ 26(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని స్థానిక ప్రకాష్‌నగర్‌లో ఉన్న భువనచంద్ర టౌన్‌హాల్ నందు పల్నాడు జిల్లా మేజిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం పల్నాడు జిల్లా మేజిక్ ఫెస్టివల్ - 2025 జాతీయస్థాయి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ నిర్వహకులు శనివారం తెలిపారు. ఈ సందర్భంగా టౌన్‌హాల్‌లో ఫెస్టివల్‌కు సంబంధించి బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఫెస్టివల్‌లో భాగంగా ఆదివారం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఔత్సాహిక మెజీషియన్స్‌కు శిక్షణ తరగతులు, మేజిక్ నందు మెలకువలపై అవగాహన కల్పిస్తారన్నారు. సాయంత్రం జిల్లా ప్రజలకు, ప్రముఖుల కోసం మేజిక్ షో ప్రత్యేకంగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు, ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు, ఎస్పీ కంచి శ్రీనివాసరావు, రాఖీ మీడియా అధినేత నల్లపాటి రామచంద్ర ప్రసాద్, వీఎంఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఏలూరు ప్రసాద్, సినీ నిర్మాత ఎస్ఎన్ రెడ్డి పాల్గొంటున్నట్లు వారు తెలిపారు. బ్రోచర్ ఆవిష్కరణలో అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు జేవీఆర్, ప్రెసిడెంట్ వై బాబునాయుడు, వైస్ ప్రెసిడెంట్ షేక్ మహబూబ్, సెక్రటరీ ఏ నాగరాజు, జాయింట్ సెక్రటరీ వి.రాంబాబు, కోశాధికారి పి.నాగేంద్రప్రసాద్, మెంబర్లు గౌస్ మహమ్మద్, ప్రతాపరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పట్టణంలో మెగా వైద్యశిబిరం

నరసరావుపేట లీగల్, ఏప్రిల్ 26(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని కిడ్నీ కేర్ వైద్యశాల ఆధ్వర్యంలో ఆదివారం ఎస్‌జేఎస్ ఫంక్షన్ హాల్లో ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహించనున్నట్లు వైద్యశాల నిర్వహకులు డాక్టర్ అబ్బాస్ శనివారం ప్రకటనలో తెలిపారు. ఉదయం 6 నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు ఈ శిబిరం జరుగుతుందన్నారు. శిబిరంలో రూ.4500ల విలువైన ఆరోగ్య పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తామన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగించుకోవాల్సిందిగా ఆయన పట్టణ ప్రాంత ప్రజలను కోరారు.

నేడు యడ్లపాడులో వైద్యశిబిరం

యడ్లపాడు, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి) : సామాజిక సాంస్కృతిక వేదిక బాసట ఆధ్వర్యంలో ఉచిత షుగర్, బీపీ వైద్య శిబిరం ఆదివారం నిర్వహిస్తున్నట్లు బాసట సభ్యులు తెలిపారు. శనివారం వారు మాట్లాడుతూ స్థానిక పీఆర్ విజ్ఞాన కేంద్రంలో ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు వైద్య శిబిరం జరుగతుందన్నారు. సీనియర్ వైద్యులు డాక్టర్ లింగమల్లు మోహనభాస్కర్ శిబిరానికి హాజరై సలహాలు, సూచనలు అందిస్తారన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

నేడు కంటి వైద్యశిబిరం

నాదెండ్ల, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని గణపవరంలో గల గ్రంథాలయంలో ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు డాక్టర్ ఎంవీ రెడ్డి ఆస్పత్రి పీఆర్‌వో దీపక్ తెలిపారు. ఆదివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నరస రావుపేటకు చెందిన ఎంవీ రెడ్డి కంటి ఆస్పత్రి వారు నిర్వహించే ఈ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తెలిపారు.


రెడ్డిపేరంటాలమ్మకు ప్రత్యేక పూజలు

నాదెండ్ల, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని సాతులూరు గ్రామంలో గల రెడ్డిపేరంటాలమ్మ దేవాలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయ పునఃప్రతిష్ఠ కార్యక్రమం నిర్వహించి 41 రోజులు పూర్తయిన సందర్భంగా పెద్ద సంఖ్యలో గ్రామస్థులు హాజరై పూజలు చేశారు. ఈ సందర్భంగా అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. పెద్ద సంఖ్యలో హాజరైన భక్తులకు ప్రసాదాలను పంపిణీ చేశారు. పలువురు భక్తులు పొంగళ్ళు పొంగించి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు.

ఆరేపల్లిలో చలివేంద్రం ఏర్పాటు

రొంపిచర్ల, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని ఆరేపల్లి గ్రామంలో శనివారం చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు ఆదేశాల మేరకు మంచినీటి చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్టు తెలుగుదేశం పార్టీ నాయకులు బండారు బాబూరావు, తమ్మిశెట్టి వీరాంజి తెలిపారు.

పవన్‌కల్యాణ్‌కు ఎంపీ అభినందనలు



సివిల్స్ ర్యాంకర్ పవన్‌కల్యాణ్‌ను అభినందిస్తున్న ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు

అచ్చంపేట, ఏప్రిల్ 26(ఆంధ్రజ్యోతి): అత్యుత్తమ ప్రతిభ కనబరచి సివిల్స్‌లో 146వ ర్యాంకు సాధించిన అచ్చంపేట మండలం రుద్రవరం గ్రామానికి చెందిన చల్లా పవన్‌కల్యాణ్‌ను ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు అభినందించారు. రుద్రవరం గ్రామానికి చెందిన భువనేశ్వరి, రమేష్ దంపతుల కుమారుడు పవన్‌కళ్యాణ్ సివిల్ సర్వీస్‌కు ఎంపికయ్యారు. పవర్‌కళ్యాణ్ పల్నాడు ప్రాంతానికే కాక తల్లిదండ్రులకు గర్వకారణంగా నిలిచారని ప్రశంసించారు. ప్రజలకు మంచి సేవలు అందించాలని ఎంపీ సూచించారు.

ఉద్యాన, అపసరాల సాగును ప్రోత్సహించాలి

ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు



వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న ఎమ్మెల్యే ప్రత్తిపాటి

చిలకలూరిపేట, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): చిలకలూరిపేట నియోజకవర్గంలోని వ్యవసాయ శాఖ అధికారులతో స్థానిక ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు శనివారం తన క్యాంపు కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. కూటమి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రైతులకు ప్రభుత్వపరంగా అందిన సబ్సిడీలు, వ్యవసాయ పరికరాలు, యంత్రసామగ్రి, ఇతరత్రా సాయానికి సంబంధించిన వివరాల గురించి ఆయన ఆరాతీశారు. ఖరీఫ్ సాగు ప్రారంభమయ్యేలోపు భూసారపరీక్షలు పూర్తిచేసి, భూములకు సంబంధిం చిన పూర్తి సమాచారంతో రైతులకు కార్డులు అందించాలని, వేసవిలో ఉద్యాన పంటలు, అపరాల సాగును ప్రోత్సహించాలని ఈ సందర్భంగా ఆయన వారికి సూచించారు. ప్రభుత్వం నుంచి అందే యాంత్రీకరణ పరికరాలు, వివిధ రకాల పనిముట్లు, తైవాన్ స్ప్రేయర్ల కోసం రైతులు అందించిన దరఖాస్తులన్నీ వెంటనే పరిష్కరించాలని, అర్హత ఉన్న ప్రతి రైతుకు అవి అందేలా చూడాలని ఆయన చెప్పారు. వాణిజ్యపంటల సాగు నుంచి రైతులను తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడి అందించే పంటల వైపు మళ్లించాలన్నారు. ఈ క్రాప్ నమోదు సకాలంలో పూర్తిచేయాలని కోరారు. సబ్సిడీ విత్తనాలు, ఎరువులు తక్షణమే సిద్ధం చేసుకోవాలని, వర్షాలు మొదలయ్యాక రైతులకు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. రైతుల వద్ద ఉన్న పత్తినంతా గిట్టుబాటు ధరకు సీసీఐ ద్వారా కొనుగోలు చేయాలని ఆయన అన్నారు.

చలివేంద్రం ప్రారంభించిన ప్రత్తిపాటి

స్థానిక ఆర్యవైశ్య కల్యాణ మండపం వద్ద పట్టణ ఆర్యవైశ్య సంఘం వారు ఏర్పాటు చేసిన మంచినీటి చలివేంద్రాన్ని, మజ్జిగ పంపిణీని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు ప్రారంభించారు. కార్యక్రమంలో జనసేన ఇన్‌చార్జి తోట రాజారమేష్, టీడీపీ నాయకులు నెల్లూరి సదాశివరావు, అర్వపల్లి సురేష్, చేవూరి కృష్ణమూర్తి, రాజీవ్, తదితరులు పాల్గొన్నారు.

బర్లీ పొగాకు రైతులకు న్యాయం చేస్తాను

బర్లీ పొగాకు రైతుల సమస్యపై వ్యవసాయశాఖ మంత్రితో, ముఖ్యమంత్రితో మాట్లాడి రైతులకు న్యాయం జరిగేలా చూస్తానని ప్రత్తిపాటి పుల్లారావు శనివారం అన్నారు. బర్లీ పొగాకు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలియచేస్తూ నల్లమడ రైతు సంఘం నాయకుడు డాక్టర్ కొల్లా రాజమోహనరావు, సీపీఐ, సీపీఎం, రైతు సంఘాల నాయకులు ప్రత్తిపాటిని కలిసి వినతిపత్రం అందచేశారు. ప్రాంతంలో బర్లీ పొగాకు సాగుచేసిన రైతులు తీవ్రంగా నష్టపోయారని, పంటదిగుబడి బాగానే ఉన్నా పొగాకును కొనేవారు లేక సాగుదారులు బోరుమంటున్నారని, సమస్య పరిష్కారంపై ప్రభుత్వంతో మాట్లాడి రైతులకు న్యాయం చేయాలని వారు కోరారు. బర్లీ పొగాకు రైతుల సమస్యల్ని తాను అసెంబ్లీలో ప్రస్తావించడంతో పాటు, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లానని, పొగాకు కొనుగోలుకు ఉన్న అడ్డంకులు, ఇతర అంశాలపై ప్రభుత్వం సంబంధిత అధికారులు, విభాగాలతో సంప్రదింపులు జరుపుతోందని ఆయన అన్నారు. త్వరలోనే సమస్య పరిష్కారం కాగలదన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

జిల్లాలో ఉన్న పాకిస్థానీలను నెలాఖరుకల్లా పంపించాలి

● పహల్గాం ఉగ్ర దాడితో కేంద్రం ఆంక్షలు
● కలెక్టర్ పి.అరుణ్‌బాబు



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ అరుణ్‌బాబు

నరసరావుపేట, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి) : పహల్గాం ఉగ్ర దాడి నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం పాకిస్థాన్‌పై ఆంక్షలు విధించిన నేపథ్యంలో భాగంగా దేశంలో ఉన్న పాకిస్థానీలను నెలాఖరుకల్లా తిరిగి ఆ దేశం పంపించివేయాలని నిర్ణయించింది. ప్రభుత్వం నిర్దేశించిన ఆదేశాల మేరకు జిల్లా పరిధిలో ఉన్న పాకిస్థానీలను గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని రెవెన్యూ డివిజనల్ అధికారులను కలెక్టర్ అరుణ్ బాబు శనివారం ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వం పాకిస్థానీలకు ఇచ్చిన వీసాలను రద్దు చేసిన నేపథ్యంలో సాధారణ వీసాలపై వచ్చిన వచ్చిన వారు ఆదివారం కల్లా, వైద్య వీసాలపై వచ్చి నవారు 29 కల్లా దేశం విడిచి వెళ్లాలని ప్రభుత్వం స్పష్టం చేశారని తెలిపారు. ఈ నెల 30 తర్వాత అట్టారీ సరిహద్దును మూసివేస్తున్న దృష్ట్యా జిల్లాలో వీసాలపై వచ్చిన వారిని గుర్తించి అందుకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని ఆర్డీవోలకు సూచించారు.

3,900 పింఛన్లను వెంటనే అమోదించాలి

జీవిత భాగస్వామి పింఛను బదిలీ కోసం అందిన 3,900 దరఖాస్తులను ఆదివారం కల్లా ఆమోదించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రతి నెలా ఒకటో తేదీన నిర్వహించే పింఛన్ పంపిణీ కార్యక్రమాన్ని బాధ్యతాయుతంగా చేపట్టాలని గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బందిని ఆదేశించారు. ఆధార్ లేని శిశువుల సర్వే, సిటిజెన్ ఈకేవైసీలను త్వరగాపూర్తి చేయాలన్నారు. సమావేశంలో డీఆర్డీఏ పీడీ ఝాన్సీ రాణి, గ్రామ వార్డు సచివాలయాల నోడల్ అధికారి వెంకటరెడ్డి, డీఎల్డీవో గ్రబు నాయక్, రాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి ప్రత్యేక వేదిక

జిల్లాలో వెనుకబడిన వర్గాల వారి సమస్యల పరి ష్కారం కోసం ప్రత్యేకంగా చొరవ తీసుకొని ప్రతి నెల నాలుగో శనివారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహి స్తున్నామని కలెక్టర్ అరుణ్‌బాబు అన్నారు. శనివారం నరసరావుపేట కలెక్టరేట్‌లో నిర్వహించిన ఎస్సీ, ఎస్టీల ప్రజా సమస్యల పరిష్కార వేదికకు సుదూర ప్రాంతాల నుంచి వచ్చి ఫిర్యాదులు అందించి సమస్యలు తెలియజేశారు. దీనిపై తక్షణమే స్పందించిన కలెక్టర్ సంబంధిత శాఖలకు ఆయా ఫిర్యాదులను అందజేసి సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రజాసమస్యల పరిష్కార వేదికలో 34 దరఖాస్తులు అందాయి.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ అవకాశం ప్రజలు సద్వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ గనోరే, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఉగ్రదాడిలో అమరులైనవారికి శ్రద్ధాంజలి ర్యాలీ



చిలకలూరిపేటలో జర్నలిస్టులు చేసిన నిరసన ప్రదర్శన

చిలకలూరిపేట, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): కశ్మీర్లో అమాయకులైన పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడికి నిరసనగా శనివారం రాత్రి పట్టణంలో ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో జర్నలిస్టులు కొవ్వొత్తులు చేతబూని నిరసన ర్యాలీ నిర్వహించారు. బాధిత కుటుంబాలకు సానుభూతి ప్రకటించారు. జర్నలిస్టులకు పలువురు పట్టణ ప్రముఖులు, ప్రజాసంఘాల వారు మద్దతుగా నిలిచారు. కార్యక్రమంలో అన్నలదాసు శేషగిరి, అబ్దుల్ సత్తార్, పీ భక్తవత్సలరావు, షేక్ జిలాని తదితరులు పాల్గొన్నారు.

శావల్యాపురంలో బీజేపీ నేతలు

శావల్యాపురం, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో ఈనెల 22న జరిగిన పాకిస్థాన్ ఉగ్రవాదుల దాడిలో అమరులైన 28మంది హిందువుల ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ బీజేపీ మండల అధ్యక్షుడు గట్టుపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శావల్యాపురం సెంటర్లో కొవ్వొత్తులతో శ్రద్ధాంజలి తెలుపుతూ శనివారం ర్యాలీని నిర్వహించారు. బీజేపీ మండలాధ్యక్షుడు శ్రీనివాసరావు మాట్లాడుతూ దేశరక్షణ విషయంలో రాజకీయాలకు, కులమతాలకు అతీతంగా భారతీయులంతా కలసికట్టుగా పోరాడాలని, దేశంలో ఎక్కడైనా ఉగ్రవాదుల జాడ కనిపిస్తే వెంటనే అధికారులకు, ప్రభుత్వానికి తెలియజేయాలన్నారు. హిందువులపై దాడికి పాల్పడిన ఉగ్రవాదులను వారికి సహకరించిన వారికి గుణపాఠం చెప్పేందుకు ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా చర్యలు ప్రారంభించారన్నారు. కార్యక్రమంలో బీజేపీ యువనేత మణికంట తదితరులు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాల దుష్ప్రభావాలపై అవగాహన సదస్సు



మానవహారం నిర్వహించిన విద్యార్థులు

నరసరావుపేట లీగల్, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): నవోదయం 2.0లో భాగంగా శనివారం నరసరావుపేట ఎక్సైజ్ పోలీస్ ఆధ్వర్యంలో పట్టణంలోని 60 అడుగుల రోడ్‌లో గల ఎన్టీఆర్ విగ్రహం వద్ద శ్రీచైతన్య కళాశాల విద్యార్థులతో మానవహారం అవగాహన సదస్సులు నిర్వహించారు. అవగాహన సదస్సులో భాగంగా విద్యార్థులకు సారా తాగడం వల్ల వచ్చే దుష్ప్ర భావాలను వివరించారు. సారాకు సంబంధం ఉన్న నేరాల్లో కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. యువత తమ భవిష్యత్తును చక్కగా తీర్చిదిద్దుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ సోమయ్య, ఎస్ఐ మురళీకృష్ణ, సిబ్బంది విద్యార్థులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

● ఈపూరు (ఆంధ్రజ్యోతి): మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని వాటి వల్ల కలిగే దుష్ఫలితాలు గురించి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సీఐ డీ వెంకటేశ్వర్లు తెలిపారు. ఈపూరు బస్టాండ్ సెంటర్లో శనివారం మానవహారంగా ఏర్పడి గంజాయి, మద్య పానం, డ్రగ్స్ వల్ల కలుగు నష్టాలను వివరిం చారు. యువత మాదక ద్రవ్యాల బారిన పడకుండా జాగ్రత్త పడాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్ఐ శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

బాలుర రీజనల్ వాలీబాల్ పోటీల ప్రారంభం



అండర్ - 17 బాలుర వాలీబాల్ పోటీలు జరుగుతున్న దృశ్యం

సత్తెనపల్లి, ఏప్రిల్ 26(ఆంధ్రజ్యోతి): మండలంలోని రామకృష్ణాపురం వద్దగల పీఎంశ్రీ కేంద్రియ విద్యాలయంలో హైదరాబాద్ రీజనల్ స్థాయి అండర్-17 బాలుర వాలీబాల్ పోటీలు శనివారం ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి. విజయవాడ -1, 2, ఒంగోలు, తెనాలి, కర్నూలు, వాల్తేరు, బొల్లవరం, కంచనబాద్, అచ్చంపేట, సత్తెనపల్లి, హైదరాబాద్, సీఆర్‌పీఎఫ్, బార్ ఖాన్, పీకేట్, సూర్యలంక, కంభం పీఎంశ్రీ కేంద్రియ విద్యాలయ జట్లు హాజరయ్యాయి. లీగ్ మ్యాచ్‌లో పోటీలు ప్రారంభమయ్యాయి. పోటీల్లో మొత్తం 18 జట్లు పాల్గొనగా ఎనిమిది జట్లు క్వార్టర్ ఫైనల్స్‌కు చేరినట్లు కేంద్రియ విద్యాలయ ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ బీ కిరణ్‌రెడ్డి తెలిపారు. ఆదివారం సెమీ ఫైనల్, ఫైనల్ పోటీలు జరుగుతాయని తెలిపారు.

పాడి రైతులకు చెక్కుల అందజేత

మాచవరం, ఏప్రిల్ 26(ఆంధ్రజ్యోతి): మండలంలోని రేగులగడ్డలో సంగం డెయిరీ పశువుల సంక్షేమ పథకం కింద రూ 3.45 లక్షల చెక్కులను పాడి రైతులకు శనివారం అందజేశారు. గ్రామానికి చెందిన పాడిరైతులు సంగండెయిరీలో వారి పశువులకు బీమా సభ్యులుగా చేరారు. ఈ రైతుల గేదెలు మృతి చెందడంతో వారికి నగదు చెక్కులు అందజేశారు. కార్యక్రమంలో డెయిరీ పల్నాడు జోనల్ మేనేజర్ కట్ట నరేష్, డైరెక్టర్ పులుకూరి శ్రీనివాసరావు, గంగిరెడ్డిపాలెం పాల శీతలీకరణ కేంద్రం మేనేజర్ కర్రి శ్రీనివాసరావు, డాక్టర్ ఆంజనేయులు, ఫీల్డ్ సూపర్‌వైజర్ వెంకటేశ్వర్లు, సాయితేజ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ సాఫ్ట్ బాల్ పోటీలకు ఎన్ఈసీ విద్యార్థులు

నరసరావుపేట కల్చరల్, ఏప్రిల్ 26(ఆంధ్రజ్యోతి): నరసరావుపేట ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన విద్యార్థులు జాతీయస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు విశ్వవిద్యాలయ జట్టుకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ వెంకటేశ్వర్లు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కళాశాలకు చెందిన జీ ధరణి, బీ పార్దు, ఏడుకొండలు, ఎం విష్ణు, వై సురేష్, ఎం ఉదయ్‌కిరణ్‌లు ఎంపికైనట్లు ఆయన తెలిపారు. కాగా వీరు మే 4 నుంచి 8 వరకు నెల్లూరులో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో విశ్వవిద్యాలయం తరపున ప్రాతినిధ్యం వహిస్తారని చెప్పారు. వీరిని కళాశాల సెక్రటరీ మిట్టపల్లి రమేష్ బాబు ఇతర కళాశాల సిబ్బంది అభినందించారు.

వేముల మేజరు పరిశీలన



వేముల మేజరును పరిశీలిస్తున్న ములకలూరు డీసీ చైర్మన్ నక్కా బుల్లీశ్వరరెడ్డి, జేఈఈ ప్రసన్నకుమార్

నూజెండ్ల, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): గుంటూరు, ప్రకాశం జిల్లాలకు నీరందించే వేముల మేజరుకు మరమ్మతులు చేయించేందుకు ములకలూరు డీసీ చైర్మన్ నక్కా బుల్లీశ్వరరెడ్డి, జేఈఈ ప్రసన్న కుమార్‌లు శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా బుల్లీశ్వరరెడ్డి మాట్లాడుతూ దర్శి బ్రాంచ్ కెనాల్ నుంచి వేముల మేజరు సుమారు 11 కిలో మీటర్ల మేర కంప చెట్లు తొలగించేందుకు అనుమతులు వచ్చినట్టు తెలిపారు. సోమవారం నుంచి పనులు ప్రారంభిస్తామని తెలిపారు. కార్యక్రమంలో జేఈఈ ప్రసన్నకుమార్, రైతులు ఆవుల పాపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కోర్టు సముదాయంలో భవనాల పరిశీలన

● నరసరావుపేటకు గుంటూరు జిల్లా ప్రధాన న్యాయాధికారి



ప్రధాన న్యాయాధికారికి పూల మొక్కను అందజేస్తున్న కలెక్టర్

నరసరావుపేట లీగల్, ఏప్రిల్ 26(ఆంధ్రజ్యోతి): నరసరావుపేట న్యాయ స్థాన భవనాలను, న్యా యవాద సంఘ కార్యాలయాన్ని గుంటూరు జిల్లా ప్రధాన న్యాయాధికారి సాయి కల్యాణ చక్ర వర్తి శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన కోర్టు సముదాయంలో గల భవనాలను ఆర్అండ్‌బీ అధికారులతో కలిసి పరిశీలించారు. అవసరమైన మరమ్మతులు తక్షణమే చేయవలసిందిగా వారికి సూచించారు. న్యాయవాదుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆయనను మర్యాదపూర్వకంగా స్థానిక న్యాయా ధికారులు నేతి సత్యశ్రీ, కే మధుస్వామి, ఎం గాయత్రి, పల్నాడు జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు, ఎస్పీ కంచి శ్రీనివాసరావు, న్యాయవాద సంఘ సభ్యులు కలిశారు.

మంచినీరు ఇచ్చి పుణ్యం కట్టుకోండయ్యా...

దాచేపల్లి, ఏప్రిల్ 26(ఆంధ్రజ్యోతి): కూలీనాలీ చేసుకొని బతుకుతున్నాం.. ఓ బిందెడు మంచినీరు ఇచ్చి ఆదుకోవాలని దాచేపల్లి నగర పంచాయతీలోని 9, 10 వార్డులకు చెందిన చెంచుకాలనీ వాసులు మునిసిపల్ అధికారులను కోరుతున్నారు. శనివారం కాలనీవాసులు మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా కాలనీలో గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్నామని తెలిపారు. వేసవి కాలం వచ్చిందంటే తమకు తాగు నీటి కష్టాలు వెంటాడుతున్నాయని వారు వివరించారు. సుమారుగా 70 కుటుంబాలు అక్కడ నివాసం ఉంటున్నాయి. తాగునీటి కోసం అధికారులకు వివరించినా, రాజకీయ నాయకులకు ఫిర్యాదు చేసినా తమ గోడు ఆలకించటం లేదని వాపోయారు. బిందెడు నీటి కోసం కిలోమీటర్ల దూరం నడిచి నీరు తెచ్చుకోవటం కష్టంగా ఉందని వివరించారు. శాశ్వత పరిష్కారంగా తమ కాలనీ వద్ద బోరు వేసి వాటర్ ట్యాంక్ నిర్మించాలని వారు కోరుతున్నారు.

ప్రజాదర్బార్‌ను సద్వినియోగించుకోవాలి

● ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ



ప్రజల నుంచి అర్జీలను స్వీకరిస్తున్న ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు

వినుకొండ, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): ప్రజలకు దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారానికి ప్రజాదర్బార్‌ను సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు పిలుపునిచ్చారు. స్థానిక ప్రభుత్వ చీఫ్‌విప్ కార్యాలయంలో శనివారం జరిగిన ప్రజాదర్బార్‌కు విశేషస్పంద న లభించింది. వివిధ సమస్యలపై కార్యాలయానికి వచ్చిన వారిని సమస్యలు అడిగి తెలుసుకొని తక్షణ పరిష్కారానికి అధికారులు చొరవ చూపాలని ఆదేశించారు. బొల్లాపల్లి వద్ద వచ్చే జలాశయంతో నియోజకవర్గంలో కరువు సమస్య శాశ్వతంగా పరిష్కారమవుతుందని తెలిపారు. ఐదేళ్ల పాటు ఒక్కప్రాజెక్టు చేయకుండా, ఒక్క ఎకరాకు నీరు ఇవ్వకుండా రైతులకు తీరని ద్రోహం చేసిన పార్టీ వైసీపీ అని అన్నారు. రైతులు ఆర్థిక పురోగతికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నదుల అనుసంధానమే లక్ష్యంగా పెట్టుకున్నారని, బొల్లాపల్లి రిజర్వాయర్ వచ్చి పల్నాడు కరువు తీర్చడం ఆయనకే సాధ్యమని తెలిపారు. కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలి

● ఎస్ఈ విజయకుమార్



రికార్డులను పరిశీలిస్తున్న ఎస్ఈ విజయకుమార్

రొంపిచర్ల, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలని ఆ శాఖ పర్యవేక్షక ఇంజనీరు డాక్టర్ పత్తిపాటి అజయ్‌కుమార్ శనివారం తెలిపారు. వార్షిక తనిఖీల్లో భాగంగా మండలంలోని రెడ్డిపాలెం సబ్‌స్టేషన్ ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలన్నారు. వందశాతం విద్యుత్ రెవెన్యూ వసూలు చేయాలన్నారు. ప్రతి నెల రెండో శనివారం లైన్‌ల మరమ్మతులు చేయాలని, నూతన సర్వీసులను వెంటనే మంజూరు చేయాలన్నారు. 50 శాతం రాయితీతో అదనపు లోడును క్రమబద్ధీకరించుకొనుటకు జూన్ 30వ తేదీ వరకు అవకాశం ఉందన్నారు. వినియోగదారులకు అవగాహన కల్పించి అదనపు లోడును క్రమబద్ధీకరించు కొనే విధంగా తెలియజేయాలన్నారు. వారికి మెరుగైన సేవలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏడీఈ వెంకటేశ్వరరెడ్డి, ఏఈ రాంబాబు పాల్గొన్నారు.

బొల్లా బ్రహ్మనాయుడువి అసత్య ఆరోపణలు

● టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి రాపర్ల జగ్గారావు

ఈపూరు, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు మాట్లాడుతున్నవన్నీ అసత్య ఆరోపణలేనని టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి రాపర్ల జగ్గారావు అన్నారు. పచ్చగా ఉన్న పల్లెల్లో గొడవలు రేకెత్తించేందుకు బ్రహ్మనాయుడు కల్పితమైన మాటలు మాట్లాడుతూ తగువులకు కారణం అవుతున్నాడని అన్నారు. స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయం ఆవరణలో టీడీపీ మండల అధ్యక్షుడు పి.బాలయ్య అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. సమావేశంలో జగ్గారావు మాట్లాడుతూ గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధిని ఓర్వలేక బొల్లా బ్రహ్మనాయుడు గ్రామాల్లో పథకం ప్రకారం టీడీపీ వారిపై దాడులకు పాల్పడేటట్లు రెచ్చగొడుతున్నాడన్నారు. కొచ్చర్లలో జనసేన కార్యకర్తలపై దాడి చేసి బీభత్సం సృష్టిస్తే బ్రహ్మనాయుడు వైసీపీ వారిపై దాడి జరిగిందని అనడం హాస్యాస్పదం అన్నారు. బొమ్మరాజుపల్లి తండాలో టీడీపీ వారిపై వైసీపీ వారు రాళ్లు, కర్రలతో దాడులు చేస్తే తెలుసుకోకుండా మాట్లాడడం చాలా విడ్డూరంగా ఉందన్నారు. గోపినాయక్ అనే టీడీపీ కార్యకర్తపై రమేష్ నాయక్ అతడి బంధువులు కర్రలతో కొట్టేందుకు ప్రయత్నించగా అతడు తప్పించుకొని పోలీస్‌స్టేషన్‌కు చేరి జరిగిన విషయం చెప్పారు. గోపినాయక్ ఫిర్యాదు మేరకు పోలీసులు తండాకు వస్తున్నారని తెలుసుకున్న రమేష్‌నాయక్ పురుగుల మందు తాగాడని హాస్పిటల్ చేర్చారు. బ్రహ్మనాయుడు పోలీసుల వేధింపుల వల్లే రమేష్‌నాయక్ పురుగుమందులు తాగాడని అనడం ఆయన విజ్ఞతకే వదిలేశామన్నారు. వ్యక్తిగత, పాత కక్షలతో గొడవలు జరిగినప్పటికీ బ్రహ్మనాయుడు పార్టీల రంగు పులిమి గొడవలను తార స్థాయికి తీసుకెళ్తున్నారన్నారు. వైసీపీ నాయకులు గొడవలకు స్వస్థి పలకాలన్నారు. సమావేశంలో టీడీపీ నాయకులు కాటం కోటేశ్వరరావు, అయినాల కోటేశ్వరరావు, నర్రా కిషోర్, బొల్లా సుబ్బారావు, గోపి, బాబు తదితరులు పాల్గొన్నారు.

వేసవి శిక్షణ తరగతులను సద్వినియోగించుకోవాలి

● బాసట అధ్యక్షుడు నూతలపాటి కాళిదాసు

యడ్లపాడు, ఏప్రిల్ 26(ఆంధ్రజ్యోతి): సామాజిక సాంస్కృతిక వేదిక బాసట ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వేసవి శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని బాసట అధ్యక్షుడు నూతలపాటి కాళిదాసు కోరారు. శనివారం ఆయన మాట్లాడుతూ శిక్షణ శిబిరంలో గణితం, ఇంగ్లిషు, తెలుగు భాషలతోపాటు మట్టితో బొమ్మలు తయారుచేయడం, కథలు చెప్పడం, పేపర్లతో వస్తువులు తయారుచేయడం, వక్తృత్వం, సరదా ఆటలు, పాటలు వంటి అంశాలలో శిక్షణ ఇస్తున్నామన్నారు. స్థానిక నారాయణ ఇంగ్లిషు మీడియం స్కూల్ నందు ఉదయం 7.30 నుంచి 11.30గంటల వరకు తరగతులు నిర్వహిస్తామని, యడ్లపాడు గ్రామానికి చెందిన వారే కాకుండా సమీప గ్రామాల విద్యార్థులు కూడా ఈ శిబిరానికి హాజరు కావచ్చన్నారు. పూర్తి వివరాలకు 9490099991, 8247001265, 9808399169, 9492615112 నంబర్లను సంప్రదించాలన్నారు.

వితంతు పింఛన్‌లకు దరఖాస్తుల స్వీకరణ



గుంటుపాలెంలో దరఖాస్తులు స్వీకరిస్తున్న పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు

శావల్యాపురం, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ద్వారా వృద్ధాప్య పింఛన్ పొందుతున్న భర్త చనిపోతే అదే పింఛన్‌ను భార్యకు బదిలీ చేసేందుకు ప్రభుత్వం కొత్తగా అవకాశాన్ని కల్పించిందని, కాబట్టి పింఛన్ బదిలీ చేసుకొనేందుకు లబ్ధిదారులు తమ పరిధిలోని సచివాలయాల్లో దరఖాస్తులు చేసుకోవాలని ఎంపీడీవో పేరుమీన సీతారామయ్య శనివారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ 2023 డిసెంబర్ 1 నుంచి 2024 అక్టోబర్ 31వరకు మండలంలోని 11సచివాలయాల పరిధిలో పింఛన్ పొందుతూ భర్తలు చనిపోయినవారు 87మంది ఉన్నారని గుర్తించారన్నారు. భర్త చనిపోయి కుటుంబపోషణ భారమైన కుటుంబాలను ఆదుకొనేందుకు ప్రభుత్వం అవకాశాన్ని కల్పించిదని, కాబట్టి లబ్ధిదారులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. గుంటుపాలెం సచివాలయంపరిధిలో అటువంటి లబ్ధిదారులు ఐదుగురు ఉండగా మండల ఐటీడీపీ అధ్యక్షుడు, గుంటుపాలెం తెలుగుయువత అధ్యక్షుడు అన్నవరపు నరేంద్ర వారిచే పంచాయతీ కార్యదర్శి చింతా శ్రీనివాసరావు దగ్గర శనివారం దరఖాస్తులు చేయించారు.

ఉత్తమ ఫలితాలు సాధించిన వారికి సన్మానం

రొంపిచర్ల, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రొంపిచర్ల జడ్పీ పాఠశాలలో ఇటీవల వెలువరించిన 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు శనివారం సన్మానం నిర్వహించారు. పూర్వ విద్యార్థులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు సుభానీ మాట్లాడుతూ ఈ సంవత్సరం ఉపాధ్యాయుల సమష్టి కృషి, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థుల సహకారంతో ఉత్తీర్ణత సాధించామన్నారు. ఐదు వందల మార్కులకు పైగా సాధించిన విద్యార్థులను సన్మానించారు.